TJ99 NEWS
అనుక్షణం జనం కోసం

WWW.TELUGUJYOTHIDAILY.IN
www.epaperteluguyothidaily.in
PRGI NO TGTEL/25/A2223

# తెలుగు జ్యోతి

అనుక్షణం జనం కోసం
జాతీయ దినపత్రిక

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ..
అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న
తెలుగు జ్యోతి న్యూస్ తెలుగు
నపత్రికలో పనిచేయుటకు అనుభవం,
ఆసక్తి గల వారికి అవకాశం కలదు.
కలిగినవారు సంప్రంచగలరు

సెల్ : 97009 59506

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి: 02 | సంచిక: 99 | ఎడిటర్ : దువ్వల శేఖర్ యాదవ్ | బుధవారం 19 ఆగస్టు 2026 | పేజీలు : 6 | వెల : 4-00

PUBLISHED FROM : HYDERABAD, CIRCULATED TO HYDERABAD, WARANGAL,NALGONDA, KHAMMAM,RANGAREDDY, KARIMNAGAR, AMARAVATI,KADAPA,SRIKAKULAM

## భారత్‌లో 100 కోట్ల మందికి ఓటరు గుర్తింపు కార్డులు

- ట్రంప్ పోస్ట్ నేపథ్యంలో ఈసీ కీలక ప్రకటన!
- దేశంలో దాదాపు 100 కోట్ల మంది ఓటర్లకు ఫొటో గుర్తింపు కార్డులు జారీ
- ఈసీ కీలక ప్రకటన- ఓటర్ ఐడీల ప్రాధాన్యతను వివరిస్తూ ట్రంప్ భారత్‌ను ఉదాహరణగా చూపడంతో వివరాల్ని వెల్లడించిన ఈసీ




## 26/11 నిందితులపై 'ట్రయల్ ఇన్ ఆబ్సెంటియా'

- ఉగ్రవాదాన్ని తుదముట్టించేందుకు ఎంతటి చర్యలకైనా సిద్ధమన్న కేంద్రం
- 26/11 ముంబయి దాడుల కేసులో పాకిస్థాన్‌కు చెందిన ఆరుగురు నిందితులపై ట్రయల్ ఇన్ ఆబ్సెంటియా
- నిందితులు లేకున్నా విచారణ ప్రారంభం
- ఉగ్రవాదాన్ని తుదముట్టించడమే భారత లక్ష్యమని ఎంఈఏ స్పష్టం





## విద్యార్థుల మాట ప్రభుత్వం వినడం సంతోషకరంగా ఉంది

- ఇదే సరైన మార్గం: రాహుల్ గాంధీ
- విద్యార్థులు, ఝార్ఖండ్ ప్రభుత్వం మధ్య ఏకాభిప్రాయం కుదరడంపై రాహుల్ గాంధీ హర్షం
- విద్యార్థుల భవిష్యత్తుకు న్యాయం జరిగేలా దేశవ్యాప్తంగా వ్యవస్థను మార్చాల్సిన అవసరం ఉందని వెల్లడి





## ఈసీ లక్షలాది ఓట్లను తొలగించింది

- మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపణ
- ఓటర్ల జాబితా నుంచి భారీగా ఓట్లు తొలగించారని ఆరోపణ
- సుమారు 73 లక్షల ఓట్లు తొలగించారన్న మహేశ్ కుమార్ గౌడ్
- బీఎల్ఓలు క్షేత్రస్థాయిలో పర్యటించడం లేదని విమర్శ
- ఈసీని కేంద్రం పాకెట్ సంస్థగా మార్చిందంటూ వ్యాఖ్య

హైదరాబాద్

తెలంగాణలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (సర్) ప్రక్రియలో భాగంగా ఎన్నికల సంఘం (ఈసీ) విచక్షణారహితంగా లక్షలాది ఓట్లను తొలగించిందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తీవ్ర ఆరోపణలు చేశారు. హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ముసాయిదా ఓటరు జాబితా విడుదలైన అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నగరంలోని బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) క్షేత్రస్థాయిలో ఇంటింటికీ వెళ్లి సర్వే నిర్వహించలేదని, ఈ ఓట్ల తొలగింపు ప్రక్రియ వల్ల పేదలు, వలస కార్మికులే ఎక్కువగా నష్టపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 2002 నాటి ఓటర్ల జాబితాను ప్రామాణికంగా తీసుకోవడం ఆచరణ సాధ్యం కాదని, పాత రికార్డులను - మిగతా6లో

# మళ్లీ వచ్చేది మనమే

- 117 సీట్లతో మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని రేవంత్ రెడ్డి ధీమా
- కాంగ్రెస్ ప్రభుత్వంలో సామాజిక న్యాయం
- అమరవీరుల స్తూపానికి ఉన్న ప్రాధాన్యతే సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి ఉండాలి సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఆవిష్కరించిన సీఎం
- ట్యాంక్‌బండ్ వద్ద సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం ఏర్పాటు
- బీఆర్ఎస్‌పై విమర్శలు గుప్పించిన సీఎం
- సర్దార్ పాపన్నగౌడ్ విగ్రహం స్ఫూర్తి నింపేలా



హైదరాబాద్

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఏ ఒక్క కులానికో, మతానికో పరిమితం కాలేదని, బహుజనులను ఏకతాటిపైకి తెచ్చి గోల్కొండ కోటపై జెండా ఎగురవేశారని సీఎం రేవంత్ రెడ్డి కొనియాడారు. ప్రజాపాలనను కాపాడుకోవాలని, మళ్లీ పాత దొరలు గద్దెనెక్కేందుకు ఎట్టి పరిస్థితుల్లోనూ అవకాశం ఇవ్వొద్దని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాలను నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. తెలంగాణ చరిత్రలోనే బీసీల జనాభా లెక్కలు తేల్చి సామాజిక న్యాయం అందించిన తొలి ప్రభుత్వం తమదేనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. హైదరాబాద్ ట్యాంక్ బండ్ వద్ద ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయ్ పాపన్న గౌడ్ విగ్రహాన్ని మంత్రులు, గౌడ సంఘాల నేతల - మిగతా6లో

## విద్యార్థులపై నమోదైన ఎఫ్ఐఆర్‌ల ఉపసంహరణలో జాప్యం వద్దు

- విద్యార్థులపై నమోదైన కేసులను ఎత్తివేయాల్సిందేనన్న కాక్రోచ్ జనతా పార్టీ
- కోర్టు అడిగిన ఎఫ్ఐఆర్‌ల జాబితాను ప్రభుత్వం ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్న
- విద్యార్థులకు సంబంధించిన అసలు సమస్య ఆందోళనల్లో పాల్గొన్నందుకు నమోదైన కేసులను రద్దు చేయడమే

# మధ్యవర్తులను ఆశ్రయించొద్దు



- 22ఏ భూముల విషయంలో కట్టు కథలు నమ్మొద్దు, దళారులను ఆశ్రయించొద్దు : సీఎం రేవంత్
- 22ఏ నిషేధిత భూముల రిజిస్ట్రేషన్ల అంశంపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష
- ప్రజల ఆస్తి పరిరక్షణకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని వెల్లడి
- ఎలాంటి ఆటంకాలు లేకుండా చర్యలు చేపడతాం

హైదరాబాద్

ప్రజల ఆస్తి హక్కుల పరిరక్షణకు తమ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఆస్తులు కలిగిన వారు రిజిస్ట్రేషన్లు చేసుకునేందుకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చర్యలు చేపడతామని చెప్పారు. 22ఏ నిషేధిత భూముల రిజిస్ట్రేషన్ల అంశంపై ఉన్నతాధికారులతో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిలు సమీక్ష నిర్వహించారు. రిజిస్ట్రేషన్ల కోసం ఆన్‌లైన్‌లో స్లాట్ తీసుకొన్న వారి ఆస్తులు 22-ఏ జాబితాలో ఉంటే, రెవెన్యూ అధికారులు రెండు రోజుల్లో పరిశీలించి, అది ప్రైవేటు భూమి అయితే రిజిస్ట్రేషన్ వెంటనే చేస్తారని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్లు 22-ఏ జాబితా భూములను క్షుణ్ణంగా పరిశీలించి, శాశ్వత పరిష్కారానికి సరైన జాబితాను రూపొందిస్తారని తెలిపారు. అందులో ఎలాంటి తప్పులు లేకుండా చూడాలని, ఈ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ప్రజలు తమ భూ హక్కుల విషయంలో ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ప్రజల ఆస్తి హక్కుల పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రైవేటు భూములకు సంబంధించి ఒక్క అంగుళం భూమికి కూడా ఇబ్బంది రానివ్వమని స్పష్టం చేశారు. 22-ఏ భూముల విషయంలో దళారులు, మధ్యవర్తులను ఆశ్రయించవద్దని సూచించారు. ఎలాంటి పుకార్లు, కట్టు కథలను విశ్వసించవద్దని కోరారు.

**తప్పును సరిదిద్దుతున్నాం : పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

ఇది పేదల ప్రభుత్వం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పేదల ఆశీస్సులతో అధికారంలోకి వచ్చిన ఇందిరమ్మ - మిగతా6లో

## 2027 అసెంబ్లీ ఎన్నికల వేళ యూపీ, పంజాబ్, గుజరాత్‌కు బీజేపీ ఇన్‌చార్జ్‌లు

- పంజాబ్ బాధ్యతలు సతీశ్ పూనియాకు
- గుజరాత్ ఇన్‌ఛార్జ్‌గా తరుణ్ చుగ్
- వచ్చే అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బీజేపీ కీలక నియామకాలు



## రైతుల అవసరాలకు అనుగుణంగా ఉద్యాన పరిశోధనలు

- పరిశోధన ఫలితాలు రైతుల చెంతకు చేరేలా ఆధునిక సాంకేతికతను వినియోగించాలి
- చిన్న, సన్నకారు రైతులే లక్ష్యంగా పరిశోధనలకు ప్రాధాన్యత ఇవ్వాలి
- రాష్ట్రంలో కూరగాయల ఉత్పత్తి పెంపునకు ప్రత్యేక కార్యాచరణ అవసరం
- మూడు నాలుగేళ్లలో తెలంగాణలో 10 లక్షల ఎకరాలకు ఆయిల్‌పామ్ విస్తరణ లక్ష్యం
- శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన కళాశాల ప్రాంగణంలో హార్టికల్చరల్ రీసెర్చ్ కాంప్లెక్స్ శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి తుమ్మల




హైదరాబాద్

రైతుల అవసరాలకు అనుగుణంగా ఉద్యాన పరిశోధనలు జరగాలని, శాస్త్రవేత్తలు, విశ్వవిద్యాలయాలు, పరిశోధనా కేంద్రాల్లో జరుగుతున్న పరిశోధనల ఫలితాలు రైతుల చెంతకు చేరేలా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన కళాశాల ప్రాంగణంలో హార్టికల్చరల్ రీసెర్చ్ కాంప్లెక్స్ కు మంత్రి శంకుస్థాన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ఉద్యాన రంగానికి కొత్త దిశను చూపే చారిత్రాత్మక ఘట్టంగా - మిగతా6లో

# కొత్తూరు లోని గ్రామ దేవతల ఆలయాల రెండో వార్షికోత్సవాలు








**ఘనంగా యాగం, ప్రత్యేక పూజలు -- పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్, తాజా మాజీ కౌన్సిలర్ మాదారం నరసింహ గౌడ్ హైమావతి,**

షాద్‌నగర్ ప్రతినిధి, ఆగస్టు 18 (తెలుగు జ్యోతి):

కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలో గ్రామ దేవతల ఆలయాల రెండో వార్షికోత్సవ వేడుకలు మంగళవారం భక్తిశ్రద్ధలతో, అత్యంత వైభవంగా నిర్వహించారు. మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు గ్రామస్థులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. దీంతో ఆలయ పరిసరాలు భక్తజన సందోహంతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకున్నాయి. ఉదయం 6 గంటల నుంచే ప్రత్యేక పూజా కార్యక్రమాలను ప్రారంభించారు. ముందుగా గణపతి పూజ, పుణ్యాహవాచనం నిర్వహించిన అనంతరం మైసమ్మ అమ్మవారికి పంచామృతాభిషేకం, విశేషార్చనలు, సర్వతోభద్ర మండల అర్చన, అష్టోత్తర శతకలశ స్థాపన తదితర పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం ప్రత్యేక యాగాన్ని నిర్వహించి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా తాజా మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్, తాజా మాజీ కౌన్సిలర్ మాదారం హైమావతి నరసింహ గౌడ్, గ్రామస్తులు బండి మనిలా కృష్ణ దంపతులు, మాసుల అండాలు అంజయ్య దంపతులు, వడ్ల వాణి విష్ణుచారి దంపతులు యాగంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**భక్తులకు అన్నప్రసాదం**

ప్రత్యేక పూజలు, యాగం అనంతరం పూజారి నాగరాజ్ శర్మను సన్మానించారు. అనంతరం ఆలయానికి వచ్చిన భక్తుల కోసం నిర్వాహకుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అన్నప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ మాట్లాడుతూ, కొత్తూరు మున్సిపాలిటీ అభివృద్ధి, ప్రజల సుఖసంతోషాలు, శ్రేయస్సు కోసం గ్రామ దేవతల ఆశీస్సులు ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. గ్రామస్థులంతా ఐక్యంగా పాల్గొని వార్షికోత్సవ వేడుకలను విజయవంతం చేయడం సంతోషంగా ఉందన్నారు. పెద్ద సంఖ్యలో పాల్గొన్న నాయకులు, గ్రామస్థులు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జాండగూడెం వేణుగోపాల్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జాండగూడెం సుదర్శన్ గౌడ్, టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, బిజెపి పార్టీ నాయకుడు కడెంపల్లి సదానందం గౌడ్, తాజా మాజీ కౌన్సిలర్ కమ్మరి జయమ్మ జనార్దన్ చారి, మాజీ సర్పంచ్ జగన్, మాజీ ఎంపీటీసీలు బ్యాగరి యాదయ్య, జంగగళ్ల కృష్ణయ్య, మాదారం అనురాధ కృష్ణ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు గోవింద్ రెడ్డి, కర్రోళ్ల లక్ష్మయ్య, మాసుల లక్ష్మయ్య, శంకర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, జంగగళ్ల శివకుమార్, వడ్ల బాలరాజ్, శ్రీను ముదిరాజ్, రవి నాయక్, మేకల రాఘవేందర్ యాదవ్‌తో పాటు గ్రామస్థులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# చేగూర్‌లో డ్రోన్‌తో మందుల పిచికారీపై రైతులకు అవగాహన కల్పించిన సింగిల్ విండో చైర్మన్ పసుల బుచ్చయ్య






**కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ మంకాల శ్రీశైలం**

షాద్ నగర్ ప్రతినిధి, ఆగస్టు 18 (తెలుగు జ్యోతి):

నందిగామ మండల పరిధిలోని చేగూర్ గ్రామంలో రైతులకు డ్రోన్ స్ప్రే వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహించారు. చేగూర్ సింగిల్ విండో చైర్మన్ పసుల బుచ్చయ్య ఆధ్వర్యంలో చేగూర్ హనుమాన్ ఆలయం వద్ద ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు డ్రోన్ ద్వారా పంటలకు పురుగుమందులు, ఇతర వ్యవసాయ మందులను పిచికారీ చేసే విధానం, డ్రోన్ స్ప్రే వల్ల కలిగే ప్రయోజనాలు, తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణంలో మందులు పిచికారీ చేయడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఆధునిక సాంకేతికతను వ్యవసాయ రంగంలో వినియోగించుకోవడం ద్వారా రైతులకు సమయం, శ్రమ ఆదా కావడంతో పాటు పిచికారీ ఖర్చులు కూడా తగ్గే అవకాశం ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ దుబ్బ లక్ష్మయ్య, గ్రామ సర్పంచ్ మంకాల శ్రీశైలం, ఉపసర్పంచ్ ఆవుల మంద శివశంకర్, షాద్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ధరూర్ సతీష్, చేగూర్ సింగిల్ విండో డైరెక్టర్ అన్నారం నరసింహ గౌడ్, సింగిల్ విండో సీఈఓ వెంకటయ్య, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి అధ్యక్షులు నరేంద్ర చౌదరి జన్మదిన వేడుకలు

నిజాంపేట్ తెలుగు జ్యోతి ప్రతినిధి ఆగస్టు 18

నిజాంపేట సర్కిల్ ప్రగతి నగర్ 276 డివిజన్ బిజెపి అధ్యక్షుడు నరేంద్ర చౌదరి జన్మదిన వేడుకలను ఇంకాఇస్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి నిజాంపేట సర్కిల్ వివిధ డివిజన్ల అధ్యక్షులు, సీనియర్ బిజెపి నాయకులు, మహిళా మోర్చా నాయకురాలు, బిజెపి యువ మోర్చ నాయకులు, ఇతర పార్టీల నాయకులు తదితరులు పాల్గొని కేక్ కట్ చేయించి శాలువాలతో సత్కరించి తమ అభిమాన నాయకుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నరేంద్ర చౌదరి మాట్లాడుతూ నా జన్మదినం సందర్భంగా నన్ను ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.



## ఘనంగా 376వ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు



నిజాంపేట్ తెలుగు జ్యోతి ప్రతినిధి ఆగస్టు 18

నిజాంపేట్ సర్కిల్ నిజాంపేట్ 273 వ డివిజన్ రాజీవ్ గాంధీ నగర్ కమ్యూనిటీ హాల్‌లో గౌడ్స్ సంఘం ఆధ్వర్యంలో 376వ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, సంఘం నాయకులు, కాలనీ పెద్దలు, యువత మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్‌కు ఘన నివాళులు అర్పించారు.

## సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి నివాళులు అర్పించిన మాజీ డిప్యూటీ మేయర్ ధన్ రాజ్ యాదవ్




నిజాంపేట్ తెలుగు జ్యోతి ప్రతినిధి ఆగస్టు 18

నిజాంపేట సర్కిల్ ప్రగతి నగర్ 276 వ డివిజన్ మూడు కోతులు బొమ్మ చౌరస్తా తెలంగాణ స్థూపం దగ్గర తెలంగాణ వీరుడు, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి సందర్భంగా, వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ మాజీ కార్పొరేటర్ బాలాజీ నాయక్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడి, సమాజంలో సమానత్వం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడని ఆయన ధైర్యం, సాహసం, సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకంఅని తెలంగాణ వీరత్వానికి, సామాజిక సమానత్వానికి ప్రతీకగా నిలిచిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలు చిరస్మరణీయంఅన్నారు. ఈ కార్యక్రమంలో యాదగిరి గౌడ్, సుధాకర్ గౌడ్ , నారాయణ గౌడ్ ,శ్రీమతి మంతూరి పద్మా గౌడ్ , .రాములు నాయక్ ,దండుగుల స్వామి , బిక్షపతి, ముత్యాలు, లింగమూర్తి, రఘువర్ధన్ రెడ్డి , సుధాకర్ కేసీఆర్ వీరాభిమాన సంఘం అధ్యక్షులు జలగం చంద్రయ్య , ఉపాధ్యక్షులు రామ నరసయ్య , మైనారిటీ నాయకులు ఎండి గౌస్ , యువ నాయకులు .అనిల్ కుమార్ ,బి శ్రీనివాస్ తదితర పాల్గొన్నారు.

## చేగూర్‌లో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలు




**చిత్రపటానికి నివాళులర్పించిన గీత కార్మికుల సంఘం సభ్యులు**

షాద్ నగర్ ప్రతినిధి ఆగస్టు 18 (తెలుగు జ్యోతి):

నందిగామ మండల పరిధిలోని చేగూర్ గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గీత కార్మికుల సంఘం సభ్యులు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన గొప్ప యోధుడని, ఆయన ఆశయాలను నేటి తరానికి తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పాపన్న గౌడ్ స్ఫూర్తితో గౌడ సమాజం ఐక్యంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గీత కార్మికుల సంఘం సభ్యులు ఎం. లింగమయ్య గౌడ్, సోలిపేట నరసింహ గౌడ్, అన్నారం శైలేష్ గౌడ్, బుయ్యని లక్ష్మయ్య గౌడ్, బి. శ్రీనివాస్ గౌడ్, ఆర్. శివకృష్ణ గౌడ్, మరికల్ ప్రశాంత్ గౌడ్, బొలగం మల్లేష్ గౌడ్, ఎస్. నరసింహ గౌడ్, ఎస్. కృష్ణ గౌడ్, ఎం. కుమార్ గౌడ్, ఎం. దర్శన్ గౌడ్, ఆర్. ప్రభాకర్ గౌడ్, ఆర్. విజయ్ గౌడ్, బంటారం శ్రీకాంత్ గౌడ్, బంటారం రాజు గౌడ్, ఎం. జ్ఞానేశ్వర్ గౌడ్, పాటు గౌడ సంఘం సోదరులు, గీత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# షాద్‌నగర్‌లో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలు






ఘన నివాళులర్పించిన ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్
పాల్గొన్న బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, గౌడ సంఘం నాయకులు, యువజన నాయకులు

షాద్‌నగర్ ప్రతినిధి, ఆగస్టు 18 (తెలుగు జ్యోతి):

తెలంగాణ బహుజన వీరుడు, సామ్రాజ్యవాద నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాడిన ధీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలను షాద్‌నగర్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్ రెడ్డి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ సామాన్య కల్లుగీత కార్మిక కుటుంబంలో జన్మించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మొఘల్ సామ్రాజ్య పునాదులను కదిలించిన వీరుడని అన్నారు. నిరంకుశ భూస్వామ్య పోకడలకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసి గోల్కొండ కోటపై బహుజన జెండాను ఎగురవేసిన ధీరుడని కొనియాడారు. అణచివేతకు గురైన వర్గాలను ఏకం చేసి సమాంతర ప్రభుత్వాన్ని నడిపిన సామాజిక విప్లవకారుడిగా పాపన్న గౌడ్ చరిత్రలో నిలిచిపోయారని తెలిపారు. అనంతరం గౌడ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ పాల్గొని పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంజయ్య యాదవ్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ధైర్యసాహసాలు, సామాజిక సమానత్వం కోసం ఆయన చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. పాపన్న గౌడ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు యువత ఐక్యంగా కృషి చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్ అనిత రఘునాథ్ యాదవ్, వాణి పాండురంగారెడ్డి, గౌస్ జానీ, మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్, కానుగు అనంతయ్య, చింటు ప్రతాప్ రెడ్డి, చిన్న యాదగిరి, జూపల్లి శంకర్, సర్పంచ్ సులోచన గణేష్ గౌడ్, మాజీ సర్పంచులు రంగయ్య గౌడ్, ఆంజనేయులు గౌడ్, శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీలు వెంకటేష్ గౌడ్, రవి గౌడ్, వడ్డె బాలయ్య, నక్కల వెంకటేష్ గౌడ్, అంజయ్య గౌడ్, రాఘవేందర్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, రజినీకాంత్ గౌడ్, జయరాం గౌడ్, నర్సిమా గౌడ్, రవీందర్ గౌడ్, గోపాల్ గౌడ్, మహేష్ గౌడ్, అభి గౌడ్, ఉదయ్ గౌడ్, సురేష్ గౌడ్, శ్రీధర్ గౌడ్, కంది యాదయ్య గౌడ్, నక్కల విజయ్ గౌడ్, ప్రేమ్ కుమార్ గౌడ్, లింగం గౌడ్, కుమార్ గౌడ్, నరసింహా గౌడ్, శ్రీశైలం గౌడ్, శివకుమార్ గౌడ్, రవి యాదవ్, నందిగామ శ్రీనివాస్, యాదగిరి గౌడ్, అనిమి రఘు గౌడ్, ప్రభాకర్, మహమూద్, బాలరాజు, జనార్దన్ గౌడ్, యాదయ్య, అలాగే మాజీ లైబ్రరీ చైర్మన్ లక్ష్మీనరసింహా రెడ్డి, కౌన్సిలర్లు వసంత శ్రీనివాస్, శారద శేఖర్, జయలక్ష్మి కిషోర్, గోపాల్, ఎస్పీ శివ, పట్టణ అధ్యక్షుడు నటరాజన్ తదితరులు పాల్గొన్నారు. గౌడ సంఘం నాయకులు, గౌడ యువజన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కొండాపూర్ విద్యుత్ అధికారులపై, ఆర్డబ్ల్యూఎస్ , మిషన్ భగీరథ అధికారులపై పంచాయతీ సభ్యులు ఆగ్రహం.

మల్లేపల్లి నుంచి గోపులారం, తెర్పోల్, హరిదాస్పూర్ వరకు రోడ్డును వెంటనే బాగు చేయించాలి.
మండల సర్వసభ్య సమావేశంలో సభ్యులకు కనీస వసతులు కరువు.

తెలుగు జ్యోతి దినపత్రిక 18 ఆగస్టు సంగారెడ్డి ప్రతినిధి.




సంగారెడ్డి జిల్లా, కొండాపూర్ మండలం సర్వసభ్య సమావేశం మండల ప్రత్యేక అధికారి గీతా అధ్యక్షతన మండల కేంద్రంలో ఈరోజు జరిగింది. విద్యుత్ సమస్యను పరిష్కరించడంలో విద్యుత్ అధికారులు విఫలమవుతున్నారని విద్యుత్ అధికారులను నిలదీశారు. సర్పంచ్ సతీష్ ముదిరాజ్ ఆవేదన వ్యక్తం చేశారు. కొండాపూర్ లోని రైతు వేదిక సమావేశ హాలులో మధ్యాహ్న 1200.జూఎ గంటలకు కొండాపూర్ మండల సర్వసభ్య సమావేశం ప్రారంభమైంది. సమావేశంలో స్నాక్స్ భోజన వసతి కల్పించకపోవడంతో ఎంపిడిఓ పై, ప్రత్యేక అధికారిపై, సభ్యులు అసహనం వ్యక్తం చేశారు. మనసాన్ పల్లి నుంచి ,గొల్లపల్లి ,గుంతపల్లి, మల్లేపల్లి, చర్ల గోపులారం ఎదురుగూడెం గ్రామాలకు మిషన్ భగీరథ వాటర్ సప్లై చేయడంలో తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని ఆర్ డబ్ల్యు ఎస్ , మరియు మిషన్ భగీరథ అధికారులను సభ్యులు. నిలదీశారు. వర్షాకాలం ఉన్నందున మిషన్ భగీరథ త్రాగినీటి కోసం మంచినీటి సరఫరాలో అంతరాయం జరగకుండా చూడాలని ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నీ సభ్యులు కోరినారు . మల్లేపల్లి నుంచి చర్ల గోపులారం, తేర్పాల్, మీదుగా సరదాస్పూర్ వరకు రోడ్డు పనులు నత్తనడకన సాగుతున్నాయని, ఉన్న రోడ్డును తీసేసి కంకర పోసి వదిలేసారని, వాహనదారులకు, ఆటోలపై వెళ్తున్న వారికి, బైకులపై వెళ్తున్న వారూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సభ్యులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. రోడ్డు నిర్మాణం పనులు వెంటనే చేపట్టాలని ఉన్నత అధికారులు, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లాలని , వెంటనే రోడ్డు పనులు చేపట్టే విధంగా చర్యలు చేపట్టాలని సర్పంచులు కోరినారు. రైతులు వరి నాట్లు వేసుకున్న సందర్భంలో అనేకసార్లు విద్యుత్ అంతరాయం ఏర్పడిందని, ట్రాన్స్కో అధికారులు విద్యుత్ అంతరాయాన్ని నివారించాలని సమస్యల్ని తొలగించే విధంగా విద్యుత్ అధికారులు యంత్రాంగం పనిచేయాలని పలు గ్రామాల సర్పంచులు కోరినారు. విద్యుత్ లోపాలు, మంచినీటి సమస్య, తీర్చాలని, మండలంలోని రోడ్లను బాగు చేసే విధంగా ఉన్నత అధికారులకు తెలియజేయాలని కోరినారు. ఈ సమావేశంలో గడిల రాంరెడ్డి సి డి సి చైర్మన్, ఎల్లకొండ ప్రభు ఆత్మ కమిటీ చైర్మన్, కొండాపూర్ ఎంపీడీవో కుమారి సౌమ్య శ్రీ ,కొండాపూర్ మండల తహసిల్దార్ బి అశోక్, కొండాపూర్ ఎంపీడీవో, సర్పంచులు, లక్ష్మి, స్రవంతి అమరేందర్ రెడ్డి, దివ్యవాణి, లక్ష్మి ,వినోద్, మహేష్, సతీష్ ముదిరాజ్, వివిధ గ్రామాల సర్పంచులు, కొండాపూర్ మండలం విద్యుత్ ఏఈ సిద్ధి రాజు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రవికుమార్, పంచాయత్ రాజ్ ఏ ఈ శ్రీనివాస్ రెడ్డి, వైద్యాధికారి అర్చన, పశు వైద్యాధికారి ఖాన్ షాహిదా బేగం, ఏపీఓ వీరప్ప, వివిధ శాఖల అధికారులు పంచాయతీ కార్యదర్శులు, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వంశీ ఆశయ సాధనకు "వంశీ మెమోరియల్ ట్రస్ట్" ఏర్పాటు...

ఖమ్మంలో ఘనంగా ట్రస్ట్ లోగో ఆవిష్కరించిన ప్రముఖ న్యూరో ఫిజిషియన్ డాక్టర్ ఎస్. శరత్ చంద్ర...
ప్రజా సేవలో గంధం వంశీ స్ఫూర్తి కలకాలం నిలుస్తుంది: డాక్టర్ శరత్ చంద్ర ప్రశంస...

బోనకల్ ఖమ్మం జిల్లా ఆగస్టు 18 తెలుగు జ్యోతి ప్రతినిధి:

బహుజన సమాజ్ పార్టీ ఉద్యమ నేత, ప్రముఖ సామాజిక సేవకుడు స్వర్గీయ గంధం వంశీ ఆశయాలను, ఆలోచనలను ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యంగా ఆయన కుటుంబ సభ్యులు "వంశీ మెమోరియల్ ట్రస్ట్"ను ఏర్పాటు చేశారు. ఈ ట్రస్ట్ అధికారిక లోగోను ఖమ్మం నగరం లోని ప్రముఖ యలమద్ది హాస్పిటల్ సీనియర్ న్యూరో ఫిజిషియన్ డాక్టర్ ఎస్. శరత్ చంద్ర (ఎండి డిఎం,) చేతుల మీదుగా ఘనంగా ఆవిష్కరించారు.

**ప్రజాసేవే ఊపిరిగా జీవించిన వంశీ...**

తన జీవితాంతం ప్రజా సమస్యల పరిష్కారానికై, పేద ప్రజల సంక్షేమం కోసం గంధం వంశీ నిరంతరం పోరాడారు. ముఖ్యంగా విద్యా వ్యవస్థ బలోపేతం కావడం కోసమే కాకుండా, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు తనవంతుగా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజల గుండెల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. ఆయన అకాల మరణం సమాజానికి తీరని లోటైనప్పటికీ, ఆయన అందించిన సేవా స్ఫూర్తిని సజీవంగా ఉంచాలనే సంకల్పంతో ఆయన సోదరులు గంధం ఆనంద్, గంధం పుల్లయ్యలు ఫౌండర్లుగా ఈ 'వంశీ మెమోరియల్ ట్రస్ట్'కు శ్రీకారం చుట్టారు.

**ఆశయాలను కొనసాగించడం అభినందనీయం డాక్టర్ ఎస్. శరత్ చంద్ర..**

ఈ సందర్భంగా డాక్టర్ ఎస్. శరత్ చంద్ర మాట్లాడుతూ... స్వర్గీయ వంశీ సమాజానికి చేసిన సేవలు ఎంతో స్ఫూర్తిదాయకమైనవని కొనియాడారు. అన్న ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు తమ్ముళ్లు పూనుకోవడం ఎంతో అభినందనీయమని,సమాజంలో ప్రతి ఒక్కరిలోనూ సేవా భావం ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ట్రస్ట్ ద్వారా భవిష్యత్తులో మరిన్ని మంచి కార్యక్రమాలు నిర్వహించి పేదలకు చేయూతగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ లోగో ఆవిష్కరణ కార్యక్రమంలో యలమద్ది హాస్పిటల్ మేనేజ్మెంట్ ప్రతినిధి సైదారావు, మోదుగు రాజా, వేణులతో పాటు పలువురు ముఖ్య నాయకులు,కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.






# కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చల్లా సుధీర్ రెడ్డి ని పరామర్శించిన బీఆర్ఎస్ నాయకులు



చల్ల సుధీర్ రెడ్డిని,
బిఆర్ఎస్ నాయకులు పరామర్శించడంలో అంతర్యం ఏమిటి?
చల్ల సుధీర్ రెడ్డి తిరిగి మళ్ళీ బిఆర్ఎస్ లో చేరుతున్నారా?

నిజాంపేట్ తెలుగు జ్యోతి ప్రతినిధి ఆగస్టు 18

నిజాంపేట సర్కిల్ ప్రగతినగర్ 276 డివిజన్ ప్రగతి నగర్ నిర్మాణంలో ఎంతో కృషి చేసిన పెద్దలు, ప్రగతి నగర్ మాజీ ఉప సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చల్లా సుధీర్ రెడ్డి గత నెల రోజుల క్రితం కాళ్లకు శస్త్రచికిత్స చేయించుకున్నా విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి పరామర్శించిన పార్టీ మాజీ డిప్యూటీ మేయర్ దాన్ రాజ్ యాదవ్, మాజీ కార్పొరేటర్ బాలాజీ నాయక్ .వారు ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చల్ల సుధీర్ రెడ్డిని బిఆర్ఎస్ నాయకులు కలవడంతో వారు మరలా తిరిగి బిఆర్ఎస్ లో చేరుతున్నట్లు సంకేతమా? ఈ కార్యక్రమంలో చల్లా ఇందిరజిత్ రెడ్డి, బిల్డర్ నర్సింహారెడ్డి, రాములు నాయక్, దండుగుల స్వామి, అరిగే ముత్యాలు, జెలగాం చంద్రయ్య, రామ్ నర్సయ్య, జానొల్ల అనిల్ కుమార్, లింగం మూర్తి, ఎండీ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# హక్కుల సాధనకై పోరుబాట: బోనకల్‌లో అన్ని గ్రామాల పంచాయతీ వర్కర్ల 'సమరభేరి'...



ఎంపీడీవో ఆఫీస్ ముందు విధుల బహిష్కరణ, ధర్నా!..
న్యాయమైన డిమాండ్లు నెరవేర్చే వరకు పోరాటం ఆపేది లేదు: సిఐటియు జిల్లా నాయకులు వీరబాబు, గుగులోత్ రమేష్ మద్దతు!..

బోనకల్ ఖమ్మం జిల్లా ఆగస్టు 18 తెలుగు జ్యోతి ప్రతినిధి:

బకాయి వేతనాలు చెల్లించాలి,ఉద్యోగ భద్రత కల్పించాలి బోనకల్‌లో అన్ని జీపీ కార్మికుల నిరసన హోరు!మల్టీపర్పస్ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని బోనకల్ ఎంపీడీవో కార్యాలయం ఎదుట సమ్మె తమ న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరుతూ బోనకల్ మండల అన్ని గ్రామాల పంచాయతీ మల్టీపర్పస్ వర్కర్లు (సిబ్బంది) సమరభేరి మోగించారు. మంగళవారం నుండి మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) కార్యాలయం ముందు విధులు బహిష్కరించి నిరసన ప్రదర్శనలు, ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు.?ఈ నిరసన కార్యక్రమానికి సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు వీరబాబు హాజరై ప్రసంగించగా, గుగులోత్ రమేష్ పాల్గొని గ్రామ పంచాయతీ సిబ్బంది పోరాటానికి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ప్రతి నెలా క్రమం తప్పకుండా బకాయిలు లేకుండా వేతనాలు చెల్లించాలి. తీవ్రమైన పనిభారాన్ని పెంచుతున్న మల్టీ పర్పస్ విధానాన్ని తక్షణమే రద్దు చేసి,బాధ్యతలను స్పష్టంగా వర్గీకరించాలి. కార్మికులందరికీ ఉద్యోగ భద్రత కల్పించి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం కనీస వేతనం అమలు చేయాలి. ప్రమాదవశాత్తు జరిగే అసంబద్ధతలకు ధీటుగా సిబ్బందికి ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలి. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల కార్యాలయాల ఎదుట సిబ్బంది విధులన్నింటినీ బహిష్కరించి ఈ నిరసనలో పాల్గొన్నారు. డిమాండ్లు పరిష్కరించే వరకు తమ పోరాటాన్ని ఆపేది లేదని బోనకల్ మండల పంచాయతీ మల్టీపర్పస్ వర్కర్స్ స్పష్టం చేశారు.

# మాదకద్రవ్యాల రహిత సమాజమే లక్ష్యం:

విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించిన షైన్ హైస్కూల్ యాజమాన్యం...

బోనకల్ ఖమ్మం జిల్లా ఆగస్టు 18 తెలుగు జ్యోతి ప్రతినిధి:






సమాజాన్ని పట్టిపీడిస్తున్న మత్తు పదార్థాల మహమ్మారి నుంచి భావి తరాలను కాపాడేందుకు చేపట్టిన 10 కోట్ల వ్యసన విముక్తి ప్రతిజ్ఞ మహా ఉద్యమం లో భాగంగా స్థానిక షైన్ హై స్కూల్ లో విద్యార్థులతో ప్రత్యేక ప్రతిజ్ఞా కార్యక్రమాన్ని నిర్వహించారు.?ఈ సందర్భంగా విద్యార్థులు చేతులు చాచి... జీవితంలో ఎట్టి పరిస్థితుల్లోనూ,ఎలాంటి ఒత్తిళ్లకు లోనుకాకుండా మాదకద్రవ్యాలకు (డ్రగ్స్) దూరంగా ఉంటామని, తమ కుటుంబాలను, సమాజాన్ని ఈ వ్యసనాల బారిన పడకుండా రక్షించడానికి శాయశక్తులా కృషి చేస్తామని ఘనంగా ప్రమాణం చేశారు.?మాదకద్రవ్యాల పట్ల యువత అవగాహన కలిగి ఉండాలని, చిన్ననాటి నుంచే మంచి అలవాట్లను పెంపొందించుకోవాలని పాఠశాల ప్రతినిధులు విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఆళ్ళ సీతారామయ్య, ?పాఠశాల కారెస్పాండెంట్ షేక్ అన్సర్ పాషా,?డైరెక్టర్ షేక్ లాల్ మహమ్మద్,?ప్రిన్సిపాల్ అయిటిపాముల శ్వేత,?అడ్మినిస్ట్రేటర్ దేగల వేలాద్రి,?ఉపాధ్యాయ బృందం మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# మానవ అక్రమ రవాణాపై అవగాహన అత్యంత అవసరం: ఎంఎంఎస్ ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమం....

**బోనకల్ ఖమ్మం జిల్లా ఆగస్టు 18 తెలుగు జ్యోతి ప్రతినిధి:**

స్థానిక మండల మహిళా సమాఖ్య మీటింగ్ హాల్ నందు మండల మహిళా సమాఖ్య మరియు హైదరాబాద్‌కు చెందిన ప్రసిద్ధ 'ప్రజ్వల' స్వచ్ఛంద సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో "మానవ అక్రమ రవాణా" పై ఒక రోజు ప్రత్యేక అవగాహన శిక్షణా కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు.

**గ్రామ సభల్లో విస్తృత అవగాహన కల్పించాలి: ఏపీఎం వెంకటేశ్వర్లు...**

ఏపీఎం వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ... నేటి సమాజంలో మానవ అక్రమ రవాణా మరియు ఆడపిల్లలపై జరుగుతున్న మోసాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు.?"జిల్లా స్థాయి నుంచి అందిస్తున్న ఈ శిక్షణను గ్రామ సహాయకురాళ్లు పురోగామిగా ఉపయోగించుకోవాలి. ప్రతి గ్రూప్ మీటింగ్‌లో, గ్రామ సభల్లో మహిళలకు, బాలికలకు మానవ అక్రమ రవాణాలోని ప్రమాదాలను, తీసుకోవాల్సిన జాగ్రత్తలను సమగ్రంగా వివరించాలి." కార్యక్రమంలో 'ప్రజ్వల' సంస్థ రిసోర్స్ పర్సన్ భూపాల్ మాట్లాడుతూ... ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద






నేరంగా మారిన మానవ అక్రమ రవాణా బారిన పడి రోజు ఎంతోమంది అమాయక అమ్మాయిలు, మహిళలు మోసపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.గ్రామ స్థాయిలో ప్రజలతో నిరంతరం సంబంధాలు కలిగిన వివోఏలు బాధ్యతగా వ్యవహరిస్తూ, అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు.?ఈ సందర్భంగా మానవ అక్రమ రవాణా శైలి, మోసపూరిత పద్ధతులపై లఘు చిత్రాలు మరియు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా సభ్యులకు విశదీకరించారు.మహిళలకు ఎదురయ్యే ఎలాంటి సమస్యలనైనా తక్షణమే పరిష్కరించేందుకు, మహిళా సంఘం సభ్యులతో కలిసి ప్రత్యేకంగా 'జాగృతి సంఘాన్ని' ఏర్పాటు చేశారు.ఈ సంఘం స్థానికంగా నిఘా ఉంచుతూ అవసరమైన బాధితులకు సాయం అందిస్తుందని నిర్వాహకులు తెలిపారు. ఏదైనా అనుమానాస్పద సంఘటనలు జరిగినప్పుడు లేదా ముప్పు ఏర్పడినప్పుడు వెంటనే కింది ఉచిత హెల్ప్‌లైన్ నంబర్లకు సమాచారం అందించాలని సూచించారు.పోలీస్ అత్యవసర సేవలు 112 సైబర్ నేరాలు / సైబర్ ట్రాఫికింగ్:1930 ?మహిళా హెల్ప్‌లైన్:181? చైల్డ్ హెల్ప్‌లైన్ (బాలల రక్షణ): 1098 ఈ కార్యక్రమంలో ప్రజ్వల సంస్థ అసిస్టెంట్ కోఆర్డినేటర్లు భూపాల్, హరీష్, నాగరాణిలతో పాటు మండల మహిళా సమాఖ్య కమ్యూనిటీ కోఆర్డినేటర్లు మరియు మండలం నలుమూలల నుంచి వచ్చిన గ్రామ సహాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రమాదశో లో గాయపడిన చికిత్స పొందుతున్న బాధితుడికి మిరియాల ప్రీతమ్ ఆర్థిక సహాయం..



**తెలుగుజ్యోతి, శేరిలింగంపల్లి ఆగస్టు 18:**

మదినగూడ డివిజన్ పరిధిలో ప్రమాదవశాత్తు బిల్డింగ్‌పై నుంచి జారిపడి గాయపడిన దినేష్ అనే వ్యక్తి ప్రస్తుతం ఇ ఎస్ ఐ.ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు మిరియాల ప్రీతమ్ ఆసుపత్రికి వెళ్లి బాధితుడిని పరామర్శించారు. బాధితుడి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకుని, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. చికిత్సకు ఎలాంటి అండదండ లేని వ్యక్తి కి అండగా నిలుస్తూ రూ.20,000 ఆర్థిక సహాయం అందించారు. ఆపదలో ఉన్న తన కుటుంబానికి ఎప్పుడు అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయి, మనోజ్,అంజి, త్రిలోచన్, జమీర్ తదితరులు పాల్గొన్నారు.

# కేసులకు భయపడేది లేదు.....వడ్డీతో సహా చెల్లిస్తాం







**సీదిరి, చింతాడకు పరామర్శ**

**కూటమిపై మండిపడ్డ కృష్ణచైతన్య....**

**తెలుగు జ్యోతి న్యూస్ ఆమదాలవలస/పలాస :**

అక్రమ కేసులకు భయపడేది లేదని, తాము అధికారంలోకి వచ్చాక అన్నింటినీ వడ్డీతో సహా తిరిగి చెల్లిస్తామని వైఎస్ఆర్సిపి యువ నాయకులు, పోలాకి జడ్పిటిసి డాక్టర్ ధర్మాన కృష్ణచైతన్య స్పష్టం చేశారు. అక్రమ కేసుల్లో ఇరుక్కుని ఇటీవలే జైలు నుంచి విడుదలైన మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజును పలాసలోని ఆయన నివాసంలో, ఆమదాలవలస నియోజకవర్గ సమన్వయకర్త చింతాడ రవికుమార్ ను ఆయన పార్టీ కార్యాలయం లో మంగళవారం కృష్ణచైతన్య పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం కేసులు పెట్టడంలో కొత్త సంస్కృతికి తేరలిపిందన్నారు. ఇవి ఇక్కడితో ఆగే పరిస్థితి లేదన్నారు. రోడ్డు ప్రమాదం ఘటనను ఉద్దేశపూర్వక హత్యా నేరం కింద మార్చి మాజీ మంత్రి అప్పలరాజు, ఆయన కుమారుడు, మరో యువకుడిని అన్యాయంగా జైల్లో పెట్టారన్నారు. రోడ్డు ప్రమాదాన్ని భూతద్దంలో చూపి పెద్దదిగా చిత్రీకరించడం సరికాదన్నారు. విద్యావంతుడైన చింతాడ రవికుమార్ ను జగన్మోహన్ రెడ్డి వెన్నుతట్టి ప్రోత్సహించారన్నారు. అటువంటి వ్యక్తిపై మహిళా ఎస్సై విధులకు ఆటంకం కలిగించారని తప్పుడు కేసు పెట్టి జైల్లో నిర్బంధించారన్నారు. ఇవన్నీ కూటమి ప్రభుత్వ అరాచకాలకు పరాకాష్ట అన్నారు. వైఎస్ఆర్సిపి అధికారంలోకి వచ్చాక ఇంతకు రెండింతలు అనుభవించాల్సి వస్తుందన్న విషయాన్ని కూటమి నాయకులు గుర్తు ఎరగాలని హెచ్చరించారు. ఎల్లకాలం ఒకే పార్టీ అధికారంలో ఉండదన్నారు. గడిచిన ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. డీఎస్సీలో చిన్నపాటి అక్రమాలు చోటుచేసుకున్నాయని మంత్రి అచ్చంనాయుడు మండలి సాక్షిగా చెప్పడం సిగ్గుచేటు అన్నారు. దీనికి నైతిక బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని కృష్ణచైతన్య డిమాండ్ చేశారు. ప్రభుత్వ వైఫల్యాలను గట్టిగా ప్రశ్నిస్తున్నందువల్లే వైఎస్ఆర్ సీపీ నాయకులపై అక్రమ కేసులు బనాయిస్తున్నారన్నారు. వీటికి భయపడేది లేదని స్పష్టం చేశారు. ఆయన వెంట ఈ కార్యక్రమం లో ఎంపీపీ ఆరంగి మురళిధర్, ముద్దాడ బైరాగి నాయుడు, రాష్ట్ర పొందర కూరకుల విభాగం అధ్యక్షులు రాజపు అప్పన్న,ఋణాూ చైర్మన్ నక్క తులసిదాస్, నియోజకవర్గ బూత్ కమిటీ అధ్యక్షులు సురంగి నర్సింగరావు, రాష్ట్ర టీచర్స్ సెల్ కార్యదర్శి పారసెల్లి తేజేశ్వరరావు , రాష్ట్ర యూత్ కార్యదర్శి చింతు రాఘవ రావు,నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు కల్లేపల్లి లక్ష్మణరావు, జిల్లా ఎస్సీ సెల్ ఉప అధ్యక్షులు సతివాడ రామినాయుడు, జిల్లా విద్యార్థి విభాగం ఉప అధ్యక్షులు దుప్పట్ల పృధ్వీరాజ్,మండల అధ్యక్షులు లుకలాపు రవికుమార్, మండల యూత్ అధ్యక్షులు బుద్దల రాజశేఖర్,రెంటికోట త్రినాధరావు , మండల విద్యార్థి విభాగం అధ్యక్షులు పాగోటి భరత్ కుమార్, మండల బూత్ కమిటీ అధ్యక్షులు బబ్బోది ఈశ్వరరావు,చింతాడ ఉమా మహేశ్వరరావు, మండల బీసీ సెల్ అధ్యక్షులు చింతు రామకృష్ణ, మండల ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు పెద్దిరెడ్ల రాము, పట్టణ అధ్యక్షులు పొట్నూరు సాయి ప్రసాద్,మండల ఉప అధ్యక్షులు నేతింటి రాజేశ్వరరావు,బొంగు కొండయ్య , మండల యూత్ ఉప అధ్యక్షులు తోట భార్గవ్,రాష్ట్ర ఐటీ విభాగం కార్యదర్శి పంచిరెడ్డి శివ, రాష్ట్ర సోషల్ మీడియా కార్యదర్శి కనపల అరవింద్,జిల్లా యూత్ కార్యదర్శి పాగోటి గోవింద ,పొట్నూరు పృధ్వీరాజు,విష్ణుసాయి మల్లేష్ ,బాన్న శ్యామ్, చిట్టి రవి,అలిగి గణేష్, మార్పు శేఖర్,వైశ్యరాజు రాజు , మెండ రామక్రిష్ణ తదితరులు ఉన్నారు.

# నందిగామలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలు





**పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తిని నేటి తరానికి అందించాలి: మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, మాజీ ఎంపీపీ యం శివశంకర్ గౌడ్,**

**షాద్ నగర్ ప్రతినిధి ఆగస్టు 18 తెలుగు జ్యోతి**

నందిగామ: మండల కేంద్రంలో గౌడ్ సంఘం, యువజన సంఘం ఆధ్వర్యంలో బహుజన ధీరుడు, గోల్కొండ ఖిల్లాను పాలించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చేసిన వీరోచిత పోరాటాలను, బహుజన సమాజ అభ్యున్నతికి ఆయన అందించిన సేవలను స్మరించుకున్నారు. పాపన్న గౌడ్ ఆశయాలు, పోరాట స్ఫూర్తిని నేటి తరానికి అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో నందిగామ మండల పార్టీ అధ్యక్షుడు దేపల్లి కుమారస్వామి గౌడ్, నందిగామ గ్రామ సర్పంచ్ కొమ్ము కృష్ణ, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ వెంకట్ రెడ్డి, ఉప సర్పంచ్ వెంకటేష్ గౌడ్, దేపల్లి అశోక్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, మహేష్ గౌడ్, కృష్ణ గౌడ్, జంగయ్య గౌడ్, ప్రసాద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు..

**తెలుగుజ్యోతి, శేరిలింగంపల్లి ఆగస్టు 18:**

తెలంగాణ గడ్డపై అణగారిన వర్గాల ఆత్మగౌరవం, సమానత్వం, న్యాయం కోసం ధైర్యంగా పోరాడిన మహావీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆయన జయంతి సందర్భంగా మియాపూర్ డివిజన్ పరిధిలోని ఆల్విన్ చౌరస్తాలో నిర్వహించిన కార్యక్రమంలో "శ్రామిక శక్తి అవార్డు గ్రహీత" ఐఎన్టీయుసి రాష్ట్ర నాయకులు,టిపిసిసి లేబర్ సెల్ రాష్ట్ర వైస్ చైర్మన్ నల్ల సంజీవ రెడ్డి,టిపిసిసి లేబర్ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వీరమల్ల వీరేందర్ గౌడ్, రంగారెడ్డి జిల్లా డిసిసి కార్యదర్శి, జిహెచ్ఎంసి లేబర్ సెల్ ప్రధాన కార్యదర్శి ముద్దంగుల తిరుపతి టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ తో కలిసి పాల్గొని, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

**ఈ సందర్భంగా వి. జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ**

పాపన్న గౌడ్ జీవితం ధైర్యానికి ప్రతీక ఆయన పోరాటం సమానత్వానికి స్ఫూర్తిగా ప్రజల కోసం నిలబడే ప్రతి ఒక్కరికీ ఆయన జీవితం మార్గదర్శకం అని అన్నారు.సామాన్య కుటుంబం నుంచి ఎదిగి, అన్యాయాన్ని ఎదురించి, ప్రజల హక్కులు మరియు స్వాభిమానం కోసం పోరాడిన పాపన్న గౌడ్ చరిత్ర తెలంగాణ సమాజానికి ఎప్పటికీ స్ఫూర్తిదాయకం.పదవి కోసం కాదు ప్రజల కోసం పోరాటం. అధికారం కోసం కాదు సమానత్వం కోసం ఉద్యమం.స్వార్థం కోసం కాదు సమాజం కోసం సేవ. ఇదే సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జీవితం మనకు



అందించే గొప్ప సందేశం. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజా సంక్షేమం, సామాజిక న్యాయం, సమానత్వం మరియు అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేద్దాం. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అశోక్ గౌడ్, శేరిలింగంపల్లి నియోజకవర్గం గౌడ సంఘం అధ్యక్షులు దొంతి లక్ష్మీనారాయణ గౌడ్, బల్లింగ్ యాదగిరి గౌడ్, రమణ మూర్తి, సయ్యద్ గౌస్, ఓం ప్రకాష్ గౌడ్, రాచమల్ల నాగులు , కూన సత్యం గౌడ్, కనకమామిడి నరేందర్ గౌడ్, యాదగిరి గౌడ్, మాజీ కౌన్సిలర్ మోహన్ గౌడ్, బాలింగ్ గౌతమ్ గౌడ్, కరుణాకర్ గౌడ్,




ఇలియాస్ షరీఫ్, పల్లె మురళి గౌడ్, కావూరి ప్రసాద్, రవీందర్ రెడ్డి, శేఖర్ ముదిరాజ్, పుట్ట వినయ్ కుమార్ గౌడ్, ప్రవీణ్ గౌడ్, కృష్ణ గౌడ్, బాబుగౌడ్, సాయి కృష్ణ గౌడ్, ఏకాంత్ గౌడ్, వెంకటేష్ గౌడ్, ఎంఎస్ రాజు, నాగేశ్వరరావు, బాలకృష్ణ, గంగాల గణేష్ యాదవ్, తాండ్ర రామచందర్ గౌడ్, రాములు గౌడ్, నర్సింహ గౌడ్, యలమంచి ఉదయ్ కిరణ్, కామినేని వాసు,రాము, ఆనంద్ గౌడ్, సత్యనారాయణ, నర్సింగ్ రావు, లక్ష్మణ్ గుప్తా, శంకర్ గౌడ్, కృష్ణ, వెంకటేష్ గౌడ్, లక్ష్మీనారాయణ, సత్య రెడ్డి, శంకర్, సుధాకర్, భాస్కర్ గౌడ్, వెంకటేష్, ముక్తార్, సాజిద్, విష్ణు, కృష్ణ , సత్యనారాయణ, శ్రీనివాస్ గుప్తా, రవి కుమార్ గౌడ్, మహిళా కాంగ్రెస్ నాయకురాలు శిరీష సత్తూరు, భాగ్యలక్ష్మి, కల్పన ఏకాంత్ గౌడ్, అనిత, శేషిరేఖ, శ్రీజ రెడ్డి, జయ, పార్వతి, నాజియా మరియు వివిధ కుల సంఘాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# కొండాపూర్ మండల పలు గ్రామాలకు అదనపు సబ్ స్టేషన్ మంజూరు చేయాలని కోరిన సర్పంచ్ వినోద్ కుమార్ నాయక్.

**తెలుగు జ్యోతి దినపత్రిక ఆగస్టు 18 కొండాపూర్ ప్రతినిధి.**



సంగారెడ్డి జిల్లా, కొండాపూర్ మండలం సర్వసభ్య సమావేశంలో(సాధారణ) సమావేశంలో కొండాపూర్ మండలంలోని శివన్న గూడెం, గంగారం, మాందాపూర్, మాచపల్లి, గంగారం, కోటిలగుట్ట, హరిదాస్పూర్ వివిధ గ్రామాలకు చాలా కాలం నుంచి విద్యుత్ సమస్యల ఉన్నందున, ఆయా గ్రామాలకు విద్యుత్ సమస్యలు తొలగాలంటే అదనంగా విద్యుత్ సబ్టేషన్ మంజూరు చేయాలని కొండాపూర్ మండల సర్వసభ్య సమావేశంలో శివన్న గూడెం సర్పంచ్ వినోద్ కుమార్ నాయక్ మండల అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. తక్షణమే ఈ గ్రామాలకు విద్యుత్ సమస్య తీరాలంటే అదనపు సబ్ స్టేషన్ మంజూరు చేయాలని మండల సర్వసభ్య సమావేశంలో కోరినారు.ఇట్టి విషయాన్ని జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి వెంటనే అదనపు సబ్ స్టేషన్ మంజూరు చేయాల్సిందిగా విజ్ఞప్తి చేసినారు.

Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223

# సర్దార్ సర్వాయి పాపన్నకు ఘన నివాళులర్పించిన డిసిసి అధ్యక్షురాలు తూర్పు నిర్మల జగ్గారెడ్డి.





తెలుగు జ్యోతి దినపత్రిక 18 ఆగస్టు సంగారెడ్డి ప్రతినిధి.

సంగారెడ్డి జిల్లా, సంగారెడ్డి పట్టణంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని పురస్కరించుకొని సంగారెడ్డి డిసిసి అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సంగారెడ్డి పట్టణంలోని కలెక్టరేట్ ఎదురుగా ఉన్న సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలవేసి ఆయనను స్మరించుకున్నారు. గౌడ సంఘం అధ్యక్షులు తూర్పు నిర్మల జగ్గారెడ్డిని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా తూర్పు నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ధైర్య సాహసాలకు, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటానికి చరిత్రలో ప్రత్యేక స్థానం ఉందన్నారు. అన్నగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన మహనీయుడు పాపన్న గౌడ్ అని కొనియాడారు. సమాజంలో సమానత్వం ,ఆత్మగౌరవం, సామాజిక న్యాయం, కోసం ఆయన చూపిన మార్గం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. పాపన్న గౌడ్ ఆశలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ఆయన జీవిత చరిత్రను పోరాట స్ఫూర్తిని యువతకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోపాజి అనంత కిషన్, మున్సిపల్ చైర్మన్ కూన వనిత సంతోష్, కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ కిరణ్ గౌడ్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సంతోష్, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, గౌడ సంఘం నాయకులు, తదితరులు పాల్గొని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కు ఘన నివాళులర్పించారు.

# గౌడల ఆత్మగౌరవానికి ప్రతీక సర్వాయి పాపన్న గౌడ్







**షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**
**పాపన్న గౌడ్ పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శం**
**మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి**
**రాజకీయాలకు అతీతంగా ఘనంగా జయంతి వేడుకలు.. భారీగా పాల్గొన్న గౌడ సంఘాల నేతలు, యువత**

షాద్‌నగర్, ఆగస్టు 18 (తెలుగు జ్యోతి):

షాద్‌నగర్ పట్టణంలో గౌడ సంఘాల ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 376వ జయంతి వేడుకలను రాజకీయాలకు అతీతంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, గౌడ సంఘాల ప్రతినిధులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.
కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందెమోహన్ ముదిరాజ్, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గోవర్ధన్ గౌడ్, కొత్తూరు జాండగూడెం సుదర్శన్ గౌడ్, చేగూర్ రాఘవేందర్ గౌడ్, గోవర్ధన్ గౌడ్, విశ్వం అప్ప తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ తెలంగాణ నేలపై సామాన్య ప్రజల హక్కులు, ఆత్మగౌరవం కోసం పోరాడిన గొప్ప వీరుడని కొనియాడారు. సామాన్య కుటుంబం నుంచి ఎదిగి తన ధైర్యసాహసాలతో గోల్కొండ ఖిల్లాను పాలించే స్థాయికి చేరుకున్న పాపన్న గౌడ్ జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. అణగారిన వర్గాల ఆత్మగౌరవం కోసం ఆయన చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. పాపన్న గౌడ్ ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని ఆయన తెలిపారు.మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కేవలం ఒక వర్గానికే పరిమితమైన నాయకుడు కాదని, సామాజిక సమానత్వం, ప్రజల ఆత్మగౌరవం కోసం పోరాడిన ప్రజా వీరుడని అన్నారు. అణగారిన వర్గాలపై జరుగుతున్న అన్యాయాలను ఎదిరిస్తూ తన పరాక్రమంతో పోరాడిన పాపన్న గౌడ్ ధైర్యం, తెగువ, నాయకత్వ లక్షణాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు. ఆయన చరిత్రను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.పాపన్న గౌడ్ ఆశయాలను భావితరాలకు అందించాలి మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్,మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గౌడ సమాజానికే కాకుండా అణగారిన వర్గాల ఆత్మగౌరవం కోసం పోరాడిన గొప్ప ప్రజా నాయకుడని అన్నారు. ఆయన చూపిన ధైర్యం, తెగువ, పోరాట స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. పాపన్న గౌడ్ చరిత్ర, సేవలు, పరాక్రమాన్ని భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. రాజకీయాలకు అతీతంగా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం అభినందనీయమని, గౌడ సమాజం ఐక్యతతో ముందుకు సాగాలని అన్నారు. గౌడ సంఘం ప్రతినిధులు ఎడ్ల శ్రీకాంత్ గౌడ్, అభిలాష్ గౌడ్, భానుచందర్ గౌడ్, గౌడ సంఘం సీనియర్ నాయకులు రంగయ్య గౌడ్, కట్ట వెంకటేష్ గౌడ్, కొత్తూరు మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జే సుదర్శన్ గౌడ్, నందిగాం మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దేపల్లె కుమారస్వామి గౌడ్, చేగుర్ సింగిల్ విండో డైరెక్టర్ అన్నారం నరసింహ గౌడ్, వెంకమ్మగూడ తాజా మాజీ సర్పంచ్ బుయ్యని రజినిత వీరేందర్ గౌడ్, చేగుర్ రేషన్ డీలర్ యం శ్రీనివాస్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ ఆర్ సురేష్ గౌడ్, కొత్తూరు మండల్ నవ తెలంగాణ రిపోర్టర్ ఆంజనేయులు గౌడ్, రిపోర్టర్ బంటారం బాలరాజు గౌడ్, వెంకమ్మగూడ కాంగ్రెస్ పార్టీ నాయకుడు బి సతీష్ గౌడ్, యం జగన్ గౌడ్, బి చందు గౌడ్, మొగిలిగిద్ద రాఘవేందర్ గౌడ్, బుయ్యని శ్రీకాంత్ గౌడ్, ఇ శ్రీనివాస్ గౌడ్, ఏం శివ ప్రసాద్ గౌడ్, నాయకులు, యువత పాల్గొన్నారు.

# కొండగట్టు వద్ద జరిగిన రోడ్డు ప్రమాద ఘటన స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీసి సమగ్ర దర్యాప్తు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు...**

**జగిత్యాల :** కొండగట్టు వద్ద కరీంనగర్?జగిత్యాల ప్రధాన రహదారిపై నిన్న సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాద ఘటన స్థలాన్ని జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్ గారు పరిశీలించారు. ప్రమాదం జరిగిన ప్రదేశాన్ని పరిశీలించిన ఎస్పీ గారు, ప్రమాదానికి దారితీసిన పరిస్థితులు, రహదారి పరిస్థితి, వాహనాల కదలిక, వాహన వేగం తదితర అంశాలపై సంబంధిత పోలీసు అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలను అన్ని కోణాల్లో విచారించి, సమగ్ర దర్యాప్తు చేపట్టాలని, దర్యాప్తును వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రమాదానికి సంబంధించిన ప్రతి అంశాన్ని పరిశీలించి, వాస్తవాలను వెలికితీసే విధంగా దర్యాప్తు చేపట్టాలని అధికారులకు సూచించారు. వాహనదారులు అధిక వేగంతో వాహనాలను నడపడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నిబంధనలను తప్పనిసరిగా



పాటించాలని సూచించారు. ముందున్న వాహనాలను ఓవర్ టేక్ చేసే సమయంలో జాగ్రత్తగా నడుపుతూ, ముందున్న వాహనాలకు తగిన దూరం పాటించాలని, ప్రధాన రహదారులపై మరింత అప్రమత్తంగా ప్రయాణించాలని తెలిపారు.

## వెంకమ్మగూడలో ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలు




పాల్గొన్న గౌడ సంగం సోదరుడు

షాద్ నగర్ ప్రతినిధి, ఆగస్టు 18 (తెలుగు జ్యోతి):

నందిగామ మండల పరిధిలోని వెంకమ్మగూడ గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు..ఈ సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. పాపన్న గౌడ్ చూపిన ధైర్యసాహసాలు, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన పోరాటం, సమాజానికి అందించిన సేవలను నాయకులు కొనియాడారు. ఆయన ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.గౌడ సంఘం పెద్దలు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో జయంతి వేడుకలు ఉత్సాహంగా సాగాయి.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బుయ్యని రజినిత వీరేందర్ గౌడ్, సింగిల్ విండో డైరెక్టర్ గుండాల సాములయ్య, ఉప సర్పంచ్ వడ్డే యాదగిరి, గౌడ సంఘం పెద్దలు బుయ్యని శ్రీరాములు గౌడ్, యం. కుమార్ గౌడ్, వార్డు సభ్యులు మీనా అశోక్ గౌడ్, చిర్ర నరసింహ, గుండాల శ్రీను, జగన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వడ్డే నారాయణ, బి. సతీష్ గౌడ్, యం. జగన్ గౌడ్, రాఘవేందర్ గౌడ్, క్రాంతి పొదుపు సంఘం అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్, వడ్డే అంజయ్య, మొగిలిగిద్ద మహేందర్ గౌడ్, గుండాల అనిల్, మొగిలిగిద్ద దేవేందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు వడ్డే శ్రీను, మాజీ గ్రామ కమిటీ సభ్యుడు వడ్డే శ్రీనివాస్, జగదీష్ గౌడ్, శివ గౌడ్, గొల్లపల్లి రాజు, డా దయాసాగర్ గౌడ్, ప్రభాకర్ గౌడ్, యం ఉపేందర్ గౌడ్ సుధాకర్, వంశీ, శ్రీకాంత్, శ్రీను, వడ్డే రవి, గుండాల మల్లేష్, బొడ్డు శ్రీశైలం, చందు, ఇటికల శ్రీను గౌడ్, బండ నవీన్, గోవర్ధన్, పెంటయ్య, వేణుగోపాల్, ఇటికల సాయి వర్ధన్ గౌడ్, అనిల్, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

## అత్తాపూర్ జాయ్ హాస్పిటల్ వద్ద ఉద్రిక్తత

**వైద్యుల నిర్లక్ష్యంతో మహిళ మృతి చెందిందని బంధువులఆందోళన**

**హైదరాబాద్ :** అత్తాపూర్ పిస్ పరిధిలోని జాయ్ హాస్పిటల్ వద్ద మంగళవారం తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. జ్వరం అని హాస్పిటల్లో చేరిన మహిళ చికిత్స పొందుతూ మృతి చెందడంతో, వైద్యుల నిర్లక్ష్యమేకారణమంటూ మృతురాలి ధువులుఆసుపత్రి ముందు భారీగా చేరుకునిఆందోళనకు దిగారు. స్థానికంగా ఉండే శ్రీలత (28) అనే మహిళకు నిన్న జ్వరం రాగా కుటుంబ సభ్యులు ఆమెను అత్తాపూర్, సమీపలో నిజాయ్, హాస్పిటల్లో చేర్పించారు. నిన్నటి నుంచిచికిత్స అందిస్తున్నామని చెప్పిన ఆసుపత్రి యాజమాన్యం, రాత్రి సమయానికి పరిస్థితి విషమంగా ఉందంటూ ఐసీయూ (ఎఅజ)కి తరలించారు. ఆ తర్వాత శ్రీలత మృతి చెందినట్లు ప్రకటించడంతో బంధువులు షాక్కు గురయ్యారు. వైద్యుల నిర్లక్ష్యమే కారణమని ఆరోపంచారు.

## తిరుమలలో ఘనంగా గరుడ పంచమి

గరుడ పంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని సోమవారం తిరుమలలో శ్రీమలయప్పస్వామివారు గరుడ వాహనంపై తిరుమాడ వీధుల్లో విహరించి భక్తులను కటాక్షించారు. రాత్రి 7 గంటలకు గరుడ వాహనసేవ ప్రారంభమైంది. శ్రీవారి వాహనాల్లో గరుడుడు అగ్రగణ్యుడు. ప్రతి ఏటా శుక్ల పక్షం ఐదో రోజున గరుడ పంచమిని ఘనంగా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా నూతన దంపతులు వైవాహిక జీవితం ఆనందంగా సాగాలని, మహిళలు తమ సంతానం గరుడునిలా బలశాలిగా ఉండాలని పూజలు చేస్తారు.

## తిరుపతి సబ్‌రిజిస్ట్రార్ ఆఫీసులో ఏసీబీ సోదాలు..

**రూ.2.48 లక్షల నగదు స్వాధీనం**

**తిరుపతి :** తిరుపతిలోని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు సోమవారం తనిఖీలు నిర్వహించారు. సాయంత్రం 7 గంటల ప్రాంతంలో ఏసీబీ డీఎస్పీ శ్రీనివాసులు సిబ్బందితో కార్యాలయానికి చేరుకుని సోదాలు చేపట్టారు. దీంతో సిబ్బంది, డాక్యుమెంట్ రైటర్లలో కలకలం రేగింది. కార్యాలయంలో తనిఖీలు నిర్వహించిన ఏసీబీ అధికారులు లెక్కల్లో చూపని రూ.2.48 లక్షల నగదును గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఆ నగదు వివరాలకు సంబంధించి సబ్ రిజిస్ట్రార్ లక్ష్మీదేవిని విచారించారు. నగదుతోపాటు కార్యాలయంలోని రిజిస్ట్రేషన్ రికార్డులను, సంబంధిత దస్తావేజులను, నగదు లావాదేవీలకు సంబంధించిన వివరాలను పరిశీలించారు. ఏసీబీ తనిఖీలు కొనసాగుతుండడంతో కార్యాలయానికి వచ్చిన డాక్యుమెంట్ రైటర్లు ఆందోళనకు గురయ్యారు. దీంతో వీరిని కూడా విచారిస్తున్నట్టు సమాచారం. డీఎస్పీ శ్రీనివాసులు మీడియాతో మాట్లాడుతూ అవినీతి ఫిర్యాదులు రావడంతో తనిఖీలు జరిపామన్నారు. అన్ అకౌంటెడ్‌గా ఉన్న రూ2.48లక్షలను స్వాధీనం చేసుకున్నామని, సోమవారం జరిగిన 42 రిజిస్ట్రేషన్లను కూడా పరిశీలిస్తున్నామన్నారు

# రైతుల అవసరాలకు అనుగుణంగా ఉద్యాన పరిశోధనలు

-మొదటిపేజీ తరువాయి

ఈ పరిశోధనా సముదాయం నిలుస్తుందని అన్నారు. ఇప్పటివరకు విశ్వవిద్యాలయాలు, పరిశోధనా కేంద్రాలు, ప్రయోగశాలల్లో ఎన్నో విలువైన పరిశోధనలు జరిగినప్పటికీ వాటి ఫలితాలు రైతులకు ఆశించిన స్థాయిలో చేరడం లేదని మంత్రి అన్నారు. గతంలో పరిశోధన ఫలితాలను రైతులకు చేరవేయడానికి రేడియో, టెలివిజన్ వంటి పరిమిత మార్గాలు ఉండేవని, ప్రస్తుతం ప్రతి ఒక్కరి చేతిలో స్మార్ట్‌ఫోన్, సోషల్ మీడియా, యూట్యూబ్ వంటి శక్తివంతమైన మాధ్యమాలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. పరిశోధనల ఫలితాలను వీడియోలు, షార్ట్ ఫిల్మ్‌లు, సోషల్ మీడియా ద్వారా రైతులకు చేరేలా శాస్త్రవేత్తలు, విశ్వవిద్యాలయాలు, ఉద్యాన శాఖ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రాష్ట్ర వ్యవసాయ భూమిలో ఉద్యాన పంటలు సుమారు 6 శాతం మాత్రమే ఉన్నప్పటికీ, వ్యవసాయ స్థూల విలువలో వాటి వాటా 26 శాతం, సుమారు రూ.30,346 కోట్లుగా ఉందని తెలిపారు. ఉద్యాన రంగం రైతుల ఆదాయాన్ని పెంచడంలో కీలక పాత్ర పోషిస్తున్నందున పరిశోధన, సాంకేతికత, విస్తరణ సేవలకు మరింత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో కూరగాయల ఉత్పత్తిలో సుమారు 70 శాతం లోటు ఉందని, ఇతర రాష్ట్రాల నుంచి కూరగాయలు దిగుమతి చేసుకునే పరిస్థితి ఉండటం ఆందోళనకరమని మంత్రి అన్నారు. రాష్ట్రంలోనే డిమాండ్ ఉన్న కూరగాయలు, ఉద్యాన పంటలను పండించేలా ప్రతి జిల్లా, మండల కేంద్రాల్లో డెమాన్‌స్ట్రేషన్ ప్లాట్లను ఏర్పాటు చేయాలని కోరారు. రైతులు ప్రత్యక్షంగా పంటలను, దిగుబడులను, ఆదాయ అవకాశాలను చూసి నేర్చుకునేలా ఫీల్డ్ డెమాన్‌స్ట్రేషన్లు నిర్వహిస్తే ఉద్యాన పంటల విస్తీర్ణం, ఉత్పాదకత గణనీయంగా పెరుగుతుందని చెప్పారు. చిన్న, సన్నకారు రైతుల అవసరాలకు అనుగుణంగా పరిశోధనలు జరగాలని మంత్రి స్పష్టం చేశారు. రాష్ట్రంలోని సుమారు 70 లక్షల మంది రైతుల్లో దాదాపు 90 శాతం మంది చిన్న రైతులేనని, రెండు మూడు ఎకరాల భూమి కలిగిన రైతులు ఖరీదైన యంత్రాలు లేదా భారీ పెట్టుబడులతో కూడిన సాంకేతికతను స్వయంగా స్వీకరించలేరని అన్నారు. అందువల్ల తక్కువ ఖర్చుతో, చిన్న కమతాల్లో అమలు చేయగల సాంకేతికత, యంత్రాలు, సాగు పద్ధతులపై పరిశోధనలు జరగాలని సూచించారు. రైతుల జీవితాల్లో ఎదురయ్యే సమస్యలకు పరిష్కారాలు చూపేలా గ్రామీణ యువతలో ఉన్న సృజనాత్మకతను కూడా ప్రోత్సహించాలని మంత్రి అన్నారు. వ్యవసాయ కుటుంబాలకు చెందిన యువత తమ తల్లిదండ్రుల కష్టాలను తగ్గించేందుకు స్వయంగా యంత్రాలు, పరికరాలను రూపొందిస్తున్నారని, ఇలాంటి ఆవిష్కరణలను గుర్తించి ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ ఇప్పటికే ఆయిల్‌పామ్ సాగు విస్తరణలో దేశంలోనే ముందంజలో ఉందని మంత్రి తెలిపారు. రానున్న మూడు నాలుగు సంవత్సరాల్లో రాష్ట్రంలో ఆయిల్‌పామ్ విస్తీర్ణాన్ని 10 లక్షల ఎకరాలకు తీసుకెళ్లే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని చెప్పారు. ఆయిల్‌పామ్‌తో పాటు కోకో, జాపత్రి తదితర అంతర పంటల ద్వారా రైతులకు అదనపు ఆదాయ అవకాశాలు



కల్పించవచ్చని అన్నారు. రైతులు ప్రత్యక్షంగా చూసి నేర్చుకునేలా ఈ పద్ధతులను పరిశోధనా కేంద్రాలు, డెమాన్‌స్ట్రేషన్ ఫారాల్లో ప్రదర్శించాలని సూచించారు. ఉద్యాన పరిశోధనలను కేవలం ప్రయోగశాలలకే పరిమితం చేయకుండా రైతుల పొలాల్లోకి తీసుకెళ్లాలని మంత్రి అన్నారు. కూరగాయలు, పూలు, ద్రాక్ష, ఔషధ, సుగంధ పంటలపై పరిశోధనలను ఒకే గొడుగు కింద సమన్వయం చేసేందుకు హార్టికల్చరల్ రీసెర్చ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయడం కీలకమైన ముందడుగు అని తెలిపారు. ఉద్యాన పంటల్లో ఉత్పత్తి పెంచడంతో పాటు పంట అనంతర నష్టాలను తగ్గించడంపైనా పరిశోధనలు అవసరమని మంత్రి చెప్పారు. పంట చేతికొచ్చే సమయంలో ధరలు పడిపోవడం లేదా ప్రకృతి వైపరీత్యాల వల్ల రైతులు నష్టపోకుండా పంట అనంతర నిర్వహణ వ్యవస్థలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. రైతులు అధికంగా రసాయన ఎరువులు, పురుగుమందులు వినియోగించకుండా శాస్త్రీయ సూచనల మేరకు సమతుల్య ఎరువుల వినియోగం, సమగ్ర సస్యరక్షణ పద్ధతులను పాటించేలా పరిశోధనా సంస్థలు, వ్యవసాయ శాఖ అవగాహన కల్పించాలని మంత్రి సూచించారు. పంటల్లో రసాయన అవశేషాలను తగ్గించి నాణ్యమైన ఉత్పత్తులను అందించగలిగితే దేశీయ మార్కెట్‌తో పాటు అంతర్జాతీయ మార్కెట్లలో కూడా తెలంగాణ పంటలకు మరింత డిమాండ్ ఏర్పడుతుందని అన్నారు. నీటి వినియోగ సామర్థ్యాన్ని పెంచే ఆధునిక సాగు పద్ధతులను విస్తృతంగా ప్రోత్సహించాలని మంత్రి అన్నారు. డ్రిప్, స్ప్రింక్లర్ వంటి సూక్ష్మ సాగు విధానాలు భవిష్యత్ వ్యవసాయానికి ఎంతో అవసరమని, తక్కువ నీటితో ఎక్కువ దిగుబడి సాధించే పద్ధతులను పరిశోధించి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.

యూనివర్సిటీలు, పరిశోధనా సంస్థలు కేవలం హైదరాబాద్‌కే పరిమితం కాకుండా జిల్లాల్లో కూడా తమ కార్యకలాపాలను విస్తరించాలని మంత్రి కోరారు. ప్రభుత్వానికి చెందిన సీడ్ ఫారాలు, ఇతర అందుబాటులో ఉన్న భూములను వినియోగించుకొని జిల్లాల వారీగా పరిశోధన, శిక్షణ కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. రైతులు తమ ప్రాంతంలోనే కొత్త పంటలు, ఆధునిక సాగు పద్ధతులను ప్రత్యక్షంగా చూసి స్వీకరించే అవకాశం కల్పించాలని అన్నారు.

వ్యవసాయమే భవిష్యత్తు అని మంత్రి పేర్కొన్నారు. కరోనా సమయంలో అన్ని రంగాలు దాదాపు నిలిచిపోయినా రైతు వ్యవసాయాన్ని మాత్రం ఆపలేదని గుర్తుచేశారు. భవిష్యత్ తరాలకు వ్యవసాయాన్ని మరింత ఆకర్షణీయమైన, లాభదాయకమైన వృత్తిగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. వ్యవసాయం, ఉద్యానవనం, పశుసంవర్ధక, పట్టు పరిశ్రమ తదితర అనుబంధ రంగాలన్నీ రైతు కేంద్రంగా పనిచేయాలని, రైతు కష్టాన్ని ఎలా తగ్గించాలి, ఆదాయాన్ని ఎలా పెంచాలి అనే దృక్పథంతో పరిశోధనలు, విధానాలు రూపొందించాలని పిలుపునిచ్చారు.

రైతులకు నాణ్యమైన విత్తనాల సమస్యను పరిష్కరించేందుకు విత్తన ప్రాసెసింగ్ యూనిట్, మహిళా రైతులు, గ్రామీణ యువతకు శిక్షణతో పాటు కొత్త వ్యాపార అవకాశాలను కల్పించేందుకు మష్రూమ్ ఉత్పత్తి యూనిట్ వంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని తెలిపారు.

ప్రతి మూడు సంవత్సరాలకు స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకొని పరిశోధనా ఫలితాలను క్షేత్రస్థాయిలో అమలు చేసే విధంగా యూనివర్సిటీ, పరిశోధనా కేంద్రాలు, వ్యవసాయ?ఉద్యాన శాఖలు సమన్వయంతో ముందుకు సాగాలని మంత్రి సూచించారు.

# సంక్షేమ పథకాలపై క్రెడిట్ వార్

**హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయాల్లో ప్రచార ఆధిపత్యం సరికొత్త మలుపు తిరిగింది. సంక్షేమ పథకాల క్రెడిట్ ఎవరిదనే అంశంపై అధికార కాంగ్రెస్, విపక్ష బీజేపీ మధ్య మొదలైన వాగ్వాదం ఇప్పుడు 'ఫోటోల వార్'గా మారింది. సంక్షేమ పథకాల్లో ప్రధాని నరేంద్ర మోదీ ఫోటో ముద్రించాలని బీజేపీ పట్టుబడుతుండగా, కేంద్ర పథకాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోటో ఎందుకు పెట్టకూడదని కాంగ్రెస్ ఎదురుదాడికి దిగిందితెలంగాణలో కొత్తగా జారీ చేస్తున్న స్మార్ట్ రేషన్ కార్డులపై ప్రధాని నరేంద్ర మోదీ ఫోటోను పక్కనపెట్టి సీఎం, మంత్రుల ఫోటోలు ఎలా ముద్రిస్తారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు.తెలంగాణలో 57 లక్షల రేషన్ కార్డుల ద్వారా దాదాపు 2 కోట్ల మంది ప్రజలకు కేంద్ర ప్రభుత్వమే ఉచితంగా బియ్యం అందిస్తోందని, అలాంటప్పుడు ఆ పథకానికి సంబంధించిన కార్డులపై మోదీ చిత్రం ఎందుకు ఉండకూడదని నిలదీశారు. గత 12 ఏళ్లలో తెలంగాణ అభివృద్ధి కోసం కేంద్రం రూ.13 లక్షల కోట్లు ఖర్చు చేసిందని, అదనంగా బుల్లెట్ రైన్ కారిడార్ కోసం మరో రూ.1.5 లక్షల కోట్లు వెచ్చించేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు. పంచాయతీల అభివృద్ధికి కేంద్రం నిధులిస్తే గత బీఆర్ఎస్ ప్రభుత్వం నాటకాలాడుతూ క్రెడిట్ కొట్టేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే బాటలో నడుస్తోందని మండిపడ్డారు. రాష్ట్రంలో ఆరు గ్యారెంటీలను విస్మరిస్తూ '22ఏ నిషేధిత భూముల జాబితా' పేరిట గత రెండేళ్లుగా దోపిడీకి పాల్పడుతున్నారని విమర్శించారు.బండి సంజయ్ వ్యాఖ్యలకు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కౌంటర్ ఇచ్చారు. తెలంగాణ నుంచి పన్నుల రూపంలో కేంద్రానికి భారీగా ఆదాయం వెళ్తోందని స్పష్టం చేశారు. జీఎస్టీతో పాటు ఇతర మార్గాల ద్వారా రాష్ట్రం నుంచి కేంద్ర ప్రభుత్వానికి భారీ మొత్తంలో పన్నుల రాబడి అందుతోందని, అందువల్ల



రాష్ట్రంలో అమలయ్యే కేంద్ర పథకాలన్నింటిపై సీఎం రేవంత్ రెడ్డి ఫోటో పెట్టాలని డిమాండ్ చేశారు. కేంద్రానికి రాష్ట్రం చెల్లిస్తున్న పన్నులు ఎంత? తిరిగి కేంద్రం నుంచి రాష్ట్రానికి కేటాయిస్తున్న నిధులు ఎంత? అనే అంశంపై కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో బలంగా ఉందని, తుమ్మితే ఊడిపోయే ప్రభుత్వం ఎవరిదో బండి సంజయ్ తెలుసుకోవాలని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలోని 119 నియోజకవర్గాల్లో పోటీకి నిలబడే సత్తా బీజేపీకి ఉందా అని ప్రశ్నించారు.తెలంగాణలో మొదలైన ఈ వివాదం కేవలం ఒక ఫోటోకు సంబంధించినది మాత్రమే కాదు.. సంక్షేమ పథకాల అమలులో ఓటర్లను ఆకట్టుకునేందుకు జరుగుతున్న రాజకీయ పోరాటం. ఉచిత బియ్యం కేటాయింపులు తమవేనని కేంద్రం చెబుతుంటే, రాష్ట్రానికి రావాల్సిన న్యాయబద్ధమైన నిధులను ప్రస్తావిస్తూ ఫెడరల్ హక్కుల కార్డును కాంగ్రెస్ ముందుకు తెస్తోంది. కార్డులపై, పోస్టర్లపై ఫోటోల ప్రాధాన్యత ఎవరు దక్కించుకుంటారనే అంశం రాబోయే రోజుల్లో ఇరు పార్టీల మధ్య మరింత రాజకీయ వేడిని పెంచే అవకాశం ఉంది.

## డిజిటల్ ఓ వైపు... ఫీల్డ్ లో మరో వైపు

**హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయ యుద్ధం ప్రస్తుతం రెండు పారలర్ ఫీల్డ్స్‌లో జరుగుతోంది. ఒకవైపు డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లను, సోషల్ మీడియా సామ్రాజ్యాన్ని బీఆర్ఎస్ ముట్టడిస్తుంటే.. మరోవైపు క్షేత్రస్థాయి మాస్ రాజకీయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ తన గుప్పిట్లో ఉంచుకుంటోంది. ఈ రెండు ఫీల్డుల్లో తమకు బలం ఉన్న ఫీల్డుల్లోనే రెండు పార్టీలు పోరాటాలు చేస్తున్నాయి కానీ మరో ఫీల్డులోకి వెళ్లేందుకు ఆసక్తి చూపించడం లేదు.కేటీఆర్ నిర్వహించే విలేకరుల సమావేశాలు మినహా బీఆర్ఎస్ పార్టీ క్షేత్రస్థాయిలో ప్రత్యక్ష ఆందోళనలకు దూరంగా ఉంటున్నప్పటికీ, సోషల్ మీడియా వేదికగా విపరీతమైన కంటెంట్‌తో సంచలనం సృష్టిస్తోంది. యూట్యూబ్ ఛానళ్లు, ట్విట్టర్ , ఇన్‌స్టాగ్రామ్ హ్యాండిల్స్ , ఇన్ఫ్లుయెన్సర్ల నెట్‌వర్క్ ద్వారా డిజిటల్ నెట్‌వర్క్‌ను సద్వినియోగం చేసుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై నిరంతరం వ్యతిరేకతను ప్రచారం చేయడంలో బీఆర్ఎస్ శ్రేణులు ముందంజలో ఉన్నాయి.దీనికి పూర్తి భిన్నంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యూహం సాగుతోంది. డిజిటల్ స్పేస్ కంటే ప్రజల మధ్య ప్రత్యక్షంగా ఉండే సభలకే ఆయన ప్రాధాన్యతనిస్తున్నారు. వారంలో రెండు మూడు బహిరంగ సభలు లేదా ప్రభుత్వ కార్యక్రమాలలో పాల్గొంటూ నేరుగా ప్రజా బాహుళ్యంలోకి వెళ్తున్నారు. రేవంత్ ప్రసంగాలు కేవలం ప్రభుత్వ సంక్షేమ పథకాలకే పరిమితం కాకుండా, పొలిటికల్ మాస్ డైలాగ్‌లు, వైరల్ స్టేట్‌మెంట్లతో బీఆర్ఎస్‌ను ఎండగట్టేలా ఉంటున్నాయి.

## మళ్లీ వచ్చేది మనమే

-మొదటిపేజీ తరువాయి

సమక్షంలో సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. గౌడ, యాదవ, ముదిరాజ్, దళిత వర్గాలను ప్రోత్సహించేలా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేపట్టిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. వచ్చే ఎన్నికల్లో 117 సీట్లు గెలుస్తామని సీఎం రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. అర్హులైన నేత, గీత కార్మికులకు పెన్షన్లు ఇవ్వాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం నిత్యం స్ఫూర్తి నింపేలా ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం వద్ద లైటింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. అమరవీరుల స్తూపానికి ఉన్న ప్రాధాన్యతే పాపన్న గౌడ్ విగ్రహానికి ఉండాలన్నారు. 2029లో మళ్లీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని ధీమావ్యక్తం చేశారు. నేత, గీత కార్మికులకు పింఛన్ ఇవ్వాలని ఆదేశించామన్నారు. ప్రభుత్వ పొలాలు ఎక్కడున్నా ఈత, తాటిచెట్లు పెంచాలని రేవంత్ రెడ్డి సూచించారు. వాటిని పెంచితే కల్తీ లేని కల్లు వస్తుందన్నారు. సాగునీటి ప్రాజెక్టులు, కాలువ గట్ల వెంబడి నాటాలన్నారు.

### కాంగ్రెస్ ప్రభుత్వంలో సామాజిక న్యాయం

కులవృత్తులను గౌరవిస్తూనే పిల్లలను ఎట్టి పరిస్థితుల్లోనూ చదివించాలని తల్లిదండ్రులను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కుటుంబ న్యాయం మాత్రమే జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వంలో సామాజిక న్యాయం చేస్తున్నామని రేవంత్ రెడ్డి తెలిపారు. నేత, గీత కార్మికులకు పెన్షన్లు ఇవ్వాలని ఇప్పటికే ఆదేశాలు ఇచ్చామని సీఎం తెలిపారు. బీసీల జనాభా లెక్కలు తేల్చి సామాజిక న్యాయం అందించిన తొలి ప్రభుత్వం తమదేనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రతిపక్షంలో ఉన్న కేటీఆర్, హరీశ్?రావు ప్రభుత్వంపై అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని ఆక్షేపించారు. రాష్ట్రంలో కరవు రావాలని కోరుకుంటూ అఘోరాలతో చేతబడులు చేయించారని ఆరోపించారు. పాత దొరల పాలన మళ్లీ రావడానికి ఎట్టి పరిస్థితుల్లోనూ అవకాశం ఇవ్వొద్దని ప్రజలను కోరారు. "ప్రజాపాలనలో సామాజిక న్యాయం, సమాన అవకాశాలు ఉన్నాయి. సర్వాయి పాపన్న విగ్రహం పెట్టాలని గీత కార్మికులు కోరారు. సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ఏర్పాటు స్థలాన్ని నేనే సూచించాను. ఇక్కడ టూరిజం కార్యాలయం ఉండేది. విగ్రహం కోసం ఖాళీ చేయించా. ట్యాంక్‌బండ్‌కు ఎవరొచ్చినా, సర్వాయి పాపన్న విగ్రహం కనపడేలా స్థలం ఎంపిక చేశాను. దేశవిదేశాల నుంచి వచ్చే పర్యాటకులకు కనపడేలా విగ్రహం ఏర్పాటు చేశాం. బహుజనుల నుంచే పుట్టుకొచ్చిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్'

### మరోసారి అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్‌నే

గత బీఆర్ఎస్ పాలనపై సీఎం రేవంత్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. 'నాడు గొర్రెలు, బర్రెలు, చేపలు పంపిణీ చేసి రాజ్యం వాళ్లు ఏలుతూ, మనల్ని కుల వృత్తులకే పరిమితం చేయాలని చూశారు' అని ఎద్దేవా చేశారు. కేసీఆర్ సీఎం అయితే ఆయన కొడుకు కేటీఆర్ వర్కింగ్ ప్రెసిడెంట్, అల్లుడు హరీశ్ రావు మంత్రి అయ్యారని.. అదే రేవంత్ సీఎం అయితే బీసీ నేత మహేశ్ కుమార్ గౌడ్ పీసీసీ చీఫ్, సీతక్క, వాకిటి శ్రీహరి మంత్రులయ్యారని వ్యంగ్యాస్త్రాలు విసిరారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మ, చాకలి ఐలమ్మ మనుమరాలికి కీలక పదవులు ఇచ్చి ఉద్యమకారులను గౌరవించామని తెలిపారు. రాబోయే డీలిమిటేషన్ తర్వాత 117 సీట్లతో మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

## మధ్యవర్తులను ఆశ్రయించొద్దు

-మొదటిపేజీ తరువాయి



ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ పేదవాడికి అన్యాయం చేయదని . పేదవాడి న్యాయబద్ధమైన భూమిలో ఒక్క అంగుళం కూడా ఈ ప్రభుత్వం తీసుకోదని వారి హక్కులు, ఆస్తులకు సంపూర్ణ రక్షణ కల్పిస్తామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం సచివాలయంలోని తన కార్యాలయంలో మీడియా ప్రతినిధులతో మంత్రిమాట్లాడారు. 22ఏ నిషేధిత జాబితా వల్ల ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మరోమారు స్పష్టం చేస్తూ సమస్య పరిష్కార ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైందని 24 గంటల్లోనే మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలో 30, రంగారెడ్డి జిల్లాలో 4 మొత్తం 34 రిజిస్ట్రేషన్లు జరిగాయని మంత్రి గారు వివరించారు. హైకోర్టు ఆదేశాల మేరకు 22ఏ నిషేధిత భూముల వివరాలను ఆన్‌లైన్ సాఫ్ట్‌వేర్‌లో అప్‌లోడ్ చేసే క్రమంలో క్షేత్రస్థాయిలో జరిగిన పొరపాట్లను ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన సరిదిద్దుతోందని తెలిపారు.

బాధ్యతాయుతమైన ప్రభుత్వంగా పొరపాటును పారదర్శకంగా అంగీకరించి . అదే సమయంలో జరిగిన తప్పును సరిదిద్దే బాధ్యతను కూడా తీసుకున్నామని ప్రజలను ఇబ్బందుల్లో వదిలేసే ప్రభుత్వం తమది కాదని స్పష్టం చేశారు. వివిధ జీవోలు, మెమోల ద్వారా గత ప్రభుత్వాల కాలంలో క్రమబద్ధీకరించబడిన ప్రైవేట్ భూములు, హైకోర్టు మరియు జీహెచ్ఎంసీ/హెచ్ఎండీఏ అనుమతులు పొందిన స్థలాలు ఆన్‌లైన్ అప్‌లోడింగ్‌లో సాంకేతిక లోపం కారణంగా 22ఏ జాబితాలోకి వచ్చాయని మంత్రి వివరించారు.ఈ సమస్యను ప్రభుత్వం వెంటనే గుర్తించిందని, బాధితులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా రిజిస్ట్రేషన్ల ప్రక్రియను పునరుద్ధరించామని తెలిపారు.

22ఏ సమస్యల త్వరిత పరిష్కారం కోసం రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ ఐజీ, ఇతర ఉన్నతాధికారులతో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశామని, రాబోయే 15 రోజుల పాటు ఈ కమిటీ రోజువారీగా దరఖాస్తులను పరిశీలించి . జెన్యూన్ ప్రైవేట్ ఆస్తులన్నింటినీ తక్షణమే క్లియర్ చేసేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇప్పుడు పేదవాడి సమస్యను రాజకీయంగా వాడుకోవడం మానేయండి. ఇది పేదల ప్రభుత్వం.. పేదల ఆశీస్సులతో వచ్చిన ఇందిరమ్మ ప్రభుత్వం. పేదవాడి న్యాయబద్ధమైన భూమిలో ఒక్క అంగుళం కూడా అన్యాయం జరగనివ్వం. మేం తప్పును ఒప్పుకుని దిద్దుతున్నాం.. మీరు చేసిన తప్పులను ఒప్పుకునే ధైర్యం మీకుందా?" అని ప్రశ్నించారు. అబద్ధాలు, ఆరోపణలు, రాజకీయ ప్రచారాలతో ప్రజలను తప్పుదోవ పట్టించలేరని అన్నారు. తప్పు జరిగితే దాన్ని అధికారుల మీదకు నెట్టేసి చేతులు దులుపుకోవడం తమ ప్రభుత్వ విధానం కాదని స్పష్టం చేశారు. ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది కాబట్టే పొరపాటును అంగీకరించామన్నారు

## ఈసీ లక్షలాది ఓట్లను తొలగించింది



-మొదటిపేజీ తరువాయి

సాకుగా చూపుతూ పౌరుల ఓటు హక్కును నిరాకరించడం సరైన పద్ధతి కాదని ఆయన అభిప్రాయపడ్డారు. ఎలాంటి పక్కా కారణాలు లేకుండా సుమారు 73 లక్షల ఓట్లను తొలగించారని, మరో 92 లక్షల ఓట్లను అనుమానిత జాబితాలో చేర్చారని మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపించారు. నియోజకవర్గాల పునర్విభజన, పోలింగ్ కేంద్రాల మార్పుల వల్ల తలెత్తిన సాంకేతిక సమస్యలు ఈ గందరగోళానికి కారణమయ్యాయని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం సీబీఐ, ఈడీల తరహాలోనే ఎన్నికల సంఘాన్ని కూడా తన 'పాకెట్ సంస్థ'గా మార్చుకుందని ఆయన తీవ్రంగా విమర్శించారు.

# భారత్‌లో 100 కోట్ల మందికి ఓటరు గుర్తింపు కార్డులు




భారతదేశంలో దాదాపు 100 కోట్ల మంది అర్హులైన ఓటర్లకు ప్రత్యేక ఎలక్టోరల్ ఫొటో ఐడెంటిటీ కార్డులు జారీ చేసినట్లు ఎన్నికల సంఘం అధికారులు మంగళవారం తెలిపారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అక్కడ ఓటింగ్ సంస్కరణల కోసం భారతదేశ ఓటర్ ఐడీల విధానాన్ని ఉదాహరణగా ప్రస్తావించిన నేపథ్యంలో భారత ఎన్నికల సంఘం ఈ కీలక వివరాల్ని వెల్లడించింది. భారతదేశంలో ప్రతి ఓటరూ కచ్చితంగా ఫొటో గుర్తింపు కార్డు ఆధారంగానే ఓటు వేస్తారని అధికారులు నొక్కి చెప్పారు. ఓటర్లు తమ వ-జ్యూ×జ ను కూడా ప్రత్యేక వెబ్‌సైట్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. అమెరికాలో ఓటర్ల అక్రమాలను అరికట్టేందుకు, పౌరసత్వ ధ్రువీకరణను తప్పనిసరి చేసే సేవ్ (సేఫ్‌గార్డ్ అమెరికన్ ఓటర్ ఎలిజిబులిటీ - ాూఎజు) అమెరికా యాక్ట్‌కు మద్దతుగా ట్రంప్ సోషల్ మీడియా వేదిక ట్రూత్ సోషల్‌లో పోస్ట్ చేశారు. ఇటీవల జరిగిన భారత సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్ల గుర్తింపు విధానం ఎంతో పటిష్ఠంగా ఉందని ట్రంప్ కొనియాడారు. ఈ క్రమంలోనే అమెరికా ఎన్నికల్లో కూడా ఓటర్లకు ఫొటో ఐడీ కార్డులను తప్పనిసరి చేయాలని ఆయన గట్టిగా డిమాండ్ చేస్తున్నారు.

**ట్రంప్ ఏం పోస్ట్ చేశారంటే?**

కొద్ది రోజుల కిందట భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్? కుమార్ అమెరికా ఎన్నికల వ్యవస్థపై ప్రశ్నించారు. భారత్‌లో మాదిరిగా ఓటు వేసేందుకు చెల్లుబాటు అయ్యే ఫొటో గుర్తింపు కార్డు (వాలిడ్ ఫొటో ఐడీ) లేకుండా అమెరికాలో ఎన్నికలు ఎలా నిర్వహించగలుగుతున్నారని అడిగారు. దీనిపై తాజాగా ట్రంప్ స్పందిస్తూ ట్రూత్ సోషల్‌లో పోస్ట్ చేశారు. 'ఈ నెల ప్రారంభంలో భారత చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్? కుమార్ మన అధికార యంత్రాంగాన్ని ఒక ప్రశ్న అడిగారు. చెల్లుబాటు అయ్యే ఫొటో ఐడీ లేకుండా అమెరికాలో ఎన్నికలు ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. భారత్‌లో జరిగిన గత సార్వత్రిక ఎన్నికల్లో ఏకంగా 64.6 కోట్ల మంది ఓటర్లు పాల్గొనగా, వారిలో పోస్టల్ బ్యాలెట్ ఉపయోగించిన వారు ఒక శాతం కంటే తక్కువే. ప్రతి ఒక్క ఓటరు దగ్గర కచ్చితంగా ప్రభుత్వ ఫొటో ఐడీ కార్డు ఉంది' అని ట్రంప్ ప్రశంసించారు.

**అత్యంత పారదర్శకంగా భారత ఎన్నికల వ్యవస్థ: ఈసీ**

ఈ సందర్భంగానే భారత ఎన్నికల కమిషన్ అధికారులు తమ నిష్పాక్షికమైన ఎన్నికల నిర్వహణ తీరును వివరించారు. ఈసీ ప్రకారం- దేశవ్యాప్తంగా ఉన్న 12 లక్షల పోలింగ్ స్టేషన్లకు గానూ ప్రభుత్వ ఉద్యోగులైన బూత్ లెవెల్ అధికారులు (దీూా) ఓటర్ల జాబితాల్ని సిద్ధం చేస్తారు. వీటిని రాజకీయ పార్టీలు నియమించిన బూత్ లెవెల్ ఏజెంట్లు (దీూా) నిరంతరం ఆడిట్ చేస్తారు. పోలింగ్ రోజున అభ్యర్థులు పోలింగ్ ఏజెంట్లు ఓటింగ్ కేంద్రాల్లో ఉండి ప్రక్రియను పర్యవేక్షిస్తారు. అలానే ఓట్ల లెక్కింపు సమయంలో కూడా కౌంటింగ్ ఏజెంట్లు ప్రత్యక్షంగా హాజరై ఓటింగ్, కౌంటింగ్ పారదర్శకతను నిర్ధరిస్తారు. ఫిజికల్ కార్డుల్ని ఓటర్లకు అందించడంతో పాటు డిజిటల్ రూపంలో కూడా తమ ఓటరు ఐడీని ఎన్నికల సంఘం అధికారిక వెబ్‌సైట్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకునే సదుపాయం కూడా ఉంది.

అమెరికాలో సేవ్ అమెరికా యాక్ట్‌కు మద్దతు కూడగట్టే ప్రయత్నంలో భాగంగానే ట్రంప్ తాజాగా భారత ఎన్నికల వ్యవస్థను ప్రస్తావిస్తూ ఈ పోస్ట్ చేసినట్లు తెలుస్తోంది. ఈ చట్టం ద్వారా ఓటరు నమోదు సమయంలో సదరు పౌరులు పౌరసత్వానికి సంబంధించిన ఆధారాలు సమర్పించడం, దేశవ్యాప్తంగా ఓటర్ ఐడీ అవసరాన్ని తీసుకురావడం, పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌పై పరిమితులు విధించడం వంటి ప్రతిపాదనలు ఉన్నాయి. ఇందులో భాగంగానే తన వాదనలకు బలం చేకూర్చేందుకు, భారత్‌ను ఉదాహరణగా చూపిస్తూ సేవ్ అమెరికా యాక్ట్‌ను ఆమోదించుకోవాలని ట్రంప్ చూస్తున్నారు. ఈ క్రమంలోనే యూఎస్ ఎన్నికల్లో కఠిన నిబంధనలు అమలు చేయాలని ట్రంప్ తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. అసలైన అమెరికన్ పౌరులే ఎన్నికల్లో ఓటేసేలా చూడటమే దీని ఉద్దేశమని చెబుతున్నారు.

# 26/11 నిందితులపై 'ట్రయల్ ఇన్ ఆబ్సెంటియా'

ఉగ్రవాదాన్ని తుదముట్టించేందుకు, ఉగ్రదాడుల వెనుక ఉన్న నిందితుల్ని చట్టం ముందు నిలబెట్టేందుకు భారతదేశం 'ఎంతటి చర్యలకైనా వెనుకాడదు' కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ (వీజూూ) స్పష్టం చేసింది. 2008 నాటి 26/11 ముంబయి ఉగ్రదాడి కేసులో పాకిస్థాన్‌లో దాక్కున్న ఆరుగురు ప్రధాన నిందితులపై ముంబై పోలీసులు 'ట్రయల్ ఇన్ ఆబ్సెంటియా' ప్రక్రియను ప్రారంభించిన నేపథ్యంలోనే ఎంఈఏ ఈ కీలక వ్యాఖ్యలు చేసింది. ఆరోపణలు ఎదుర్కొంటున్న నిందితులు కోర్టుకు హాజరుకాకపోయినా విచారణ జరిపే విధానాన్నే ట్రయల్ ఇన్ ఆబ్సెంటియా అంటారు. దీనిపైనే మాట్లాడిన భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్- సరిహద్దు ఉగ్రవాదంపై భారత్ అనుసరిస్తున్న జీరో టాలరెన్స్ విధానాన్ని పునరుద్ఘాటించారు. ఉగ్రవాదాన్ని ఎదుర్కొనే విషయంలో ఏమాత్రం వెనక్కి తగ్గబోమని, ఎలాంటి చర్యలైనా తీసుకుంటామని జైస్వాల్ స్పష్టం చేశారు. ఉగ్రవాదం వల్ల భారత్ తీవ్రంగా నష్టపోయిందని, ఉగ్రవాద చర్యలు ఎంత తీవ్రమైనవో అంతర్జాతీయ సమాజం గుర్తించాలనే తాము కోరుతున్నట్లు తెలిపారు. ఉగ్రవాదాన్ని, ముఖ్యంగా సరిహద్దు బయట జరిగే ఉగ్రవాదాన్ని ఎదుర్కొనేందుకు ప్రపంచ దేశాల్ని ఏకం చేసేందుకు భారత్ నిరంతరం శ్రమిస్తోందని, ఈ పోరాటంలో ఏమాత్రం వెనక్కి తగ్గబోదని జైస్వాల్ వెల్లడించారు.

**హఫీజ్ సయీద్ సహా నిందితులు వీరే**



26/11 కేసులో పాకిస్థాన్‌కు చెందిన ఆరుగురు నిందితులపై ముంబయి పోలీసులు ట్రయల్ ఇన్ ఆబ్సెంటియాకు (గైర్హాజరీలో విచారణ) సంబంధించిన ప్రక్రియను ప్రారంభించారు. వీరిలో లష్కరే తోయిబా (ాజు) వ్యవస్థాపకుడు హఫీజ్ సయీద్, సీనియర్ ఆపరేటివ్ జకీ-ఉర్- రెహ్మాన్ లఖ్వీ, సాజిద్ మీర్, అబు అల్కామా, అసిమ్ అలియాస్ అబు కహాఫా, మేజర్ అబ్దుర్ రెహ్మాన్ పాషా ఉన్నారు. ఈ నిందితులు ప్రస్తుతం పరారీలో ఉన్న నేపథ్యంలో ముంబయి పోలీసులు ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఉజ్వల్ నిగమ్‌కు లేఖ రాసి తదుపరి ప్రక్రియ ప్రారంభించాలని కోరారు. ఇలాంటి ఉగ్రవాద కేసులో భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (దీచీచీూ), 2003లోని సెక్షన్ 356 కింద ట్రయల్ ఇన్ ఆబ్సెంటియాకు సంబంధించిన నిబంధనల్ని తొలిసారి వినియోగిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఉజ్వల్ నిగమ్ ప్రకారం- పరారీలోని నిందితులు కోర్టుకు హాజరుకాకపోయినా వారిపై విచారణ కొనసాగించేందుకు సెక్షన్ 356 అవకాశం కల్పిస్తుంది. న్యాయ ప్రక్రియలో అనవసర జాప్యాన్ని నివారించడమే దీని ఉద్దేశమని ఆయన తెలిపారు. ఇక 2008 నవంబర్ 26న పాకిస్థాన్‌కు చెందిన లష్కరే తోయిబా ఉగ్రవాదులు ముంబయి నగరంపై భీకర దాడులు చేశారు. ఈ ఘటనలో 160 మందికిపైగా పౌరులు ప్రాణాలు కోల్పోగా, వందలాది మంది గాయపడ్డారు. ఈ దాడులకు ప్రణాళిక రూపొందించడం, సహకరించడం వంటి ఆరోపణలు ఎదుర్కొంటున్న పాకిస్థాన్‌లో దాక్కున్న నిందితులపై చర్యలు తీసుకోవాలని భారత్ పదేపదే కోరుతూ వచ్చింది. ఇటీవల స్వాతంత్ర్య దినోత్సవానికి ముందు 14 రాష్ట్రాల్లో భారత భద్రతా దళాలు నిర్వహించిన విస్తృత ఆపరేషన్లలో పాకిస్థాన్ ఐఎస్ఐ మద్దతు ఉన్న షాజాద్ భట్టి ఉగ్రవాద నెట్‌వర్క్‌ను నిర్వీర్యం చేశాయి. ఈ దాడుల్లో 253 మందిని అదుపులోకి తీసుకోగా, 80కిపైగా ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసి, 200 కుపైగా ఆపరేటర్లను అరెస్ట్ చేసినట్లు భద్రతా సంస్థలు వెల్లడించాయి. ఇక ఈ కుట్రలతో తమకు సంబంధం లేదని పాకిస్థాన్ చేస్తున్న ప్రకటనల్ని విదేశాంగ శాఖ తీవ్రంగా ఖండించింది. షాజాద్ భట్టీ నెట్‌వర్క్‌కు ఐఎస్ఐతో సంబంధం ఉందని భారత్ వాదిస్తుండగా పాకిస్థాన్ దీనిని తిరస్కరించింది. దీనిపై మాట్లాడిన జైస్వాల్, భారత ప్రభుత్వం ఇప్పటికే దీనిపై తమ వైఖరిని వెల్లడించిందని, దానికే కట్టుబడి ఉంటుందని తెలిపారు.

**జమ్మూలో ాజు కమాండర్‌పై నాన్ బెయిలబుల్ వారెంట్**

ఇక పాకిస్థాన్‌కు చెందిన లష్కరే తోయిబా ఆపరేషనల్ కమాండర్ మహ్మద్ యాకూబ్‌పై జమ్మూలోని ప్రత్యేక ఎన్ఐఏ కోర్టు నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. జమ్మూకశ్మీర్‌లో ఉగ్ర కార్యకలాపాలకు పాల్పడిన కేసులో పరారీలో ఉన్న నిందితుడిపై ఈ వారెంట్ జారీ చేసినట్లు అధికారులు మంగళవారం తెలిపారు. ఈ యాకూబ్‌ను అబు సుమామా, సుమామా ఇల్యాస్, వారిస్ అలీ అనే పేర్లు కూడా ఉన్నాయని వెల్లడించారు. యాకూబ్ ఇస్లామాబాద్‌లోని చట్టా బఖ్తావర్ ప్రాంతం నుంచి లష్కరే తోయిబా కార్యకలాపాల్ని నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

# విద్యార్థులపై నమోదైన ఎఫ్ఐఆర్‌ల ఉపసంహరణలో జాప్యం వద్దు




విద్యార్థుల ఆందోళనకు సంబంధించిన కేసులో విషయంలో దిల్లీ ప్రభుత్వం జాప్యం చేయొద్దని కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) డిమాండ్ చేసింది. ఆందోళనల్లో పాల్గొన్న విద్యార్థులపై నమోదైన ఎఫ్ఐఆర్‌లను రద్దు చేయాలని తెలిపింది. కోర్టు ఆదేశాల మేరకు కొట్టివేయాల్సిన ఎఫ్ఐఆర్‌ల జాబితాను ప్రభుత్వం వెంటనే సమర్పించాలని సీజేపీ ప్రతినిధి సౌరవ్ దాస్ డిమాండ్ చేశారు.

కోర్టు ఎఫ్ఐఆర్‌ల వివరాలను కోరుతున్నప్పుడు ప్రభుత్వం వాటిని సమర్పించడంలో ఎందుకు వెనుకాడుతోందని దాస్ ప్రశ్నించారు. ఈ వ్యవహారాన్ని మరింత ఆలస్యం చేసే ప్రయత్నాలను అంగీకరించబోమని స్పష్టం చేశారు. విద్యార్థులకు సంబంధించిన అసలు సమస్య ఆందోళనల్లో పాల్గొన్నందుకు నమోదైన కేసులను రద్దు చేయడమేనని అన్నారు. ప్రభుత్వం ఇతర నేర కేసులపై చర్యలు తీసుకోవాలనుకుంటే అది వేరే అంశమని పేర్కొన్నారు. సుమారు 2,800 మంది తీవ్ర నేరాలకు పాల్పడిన వ్యక్తులను గుర్తించినట్లు ప్రభుత్వం చెబుతోందని అన్నారు. వారిపై చర్యలు తీసుకోవడాన్ని విద్యార్థుల కేసులతో ముడిపెట్టడం సరికాదని స్పష్టం చేశారు. ఆందోళనల్లో పాల్గొన్న విద్యార్థులు భవిష్యత్తులోనూ చట్టపరమైన సమస్యలు ఎదుర్కోకుండా చూడాలని సీజేపీ కోరుతోంది. కేసులను కేవలం క్లోజ్ చేసినట్లు చూపడం కాకుండా, విద్యార్థులపై నమోదైన ఎఫ్ఐఆర్‌లను అధికారికంగా ఉపసంహరించుకోవాలని పార్టీ డిమాండ్ చేస్తోంది.

**దర్యాప్తు జరిపేందుకు హైపవర్డ్ కమిటీ**

మరోవైపు నిరసనకారులపై పోలీసు చర్యకు వ్యతిరేకంగా కోర్టు పర్యవేక్షణలో దర్యాప్తు చేపట్టాలని దాఖలపైన పిటిషన్?పై సుప్రీంకోర్టు మంగళవారం విచారణ చేపట్టింది. నిరసనల సందర్భంగా వచ్చిన ఆరోపణలపై విచారణ జరిపేందుకు హైపవర్డ్ కమిటీ ఏర్పాటు చేస్తున్నాట్లు పేర్కొంది. ఆ రోజు జరిగిన మార్చ్ ఫుటేజీని కమిటీ పరిశీలిస్తుందని తెలిపింది. అలాగే మహిళా ఆందోళనకారుల్ని లక్ష్యంగా చేసుకున్నారంటూ వచ్చిన ఆరోపణలపై కూడా దర్యాప్తు జరుగుతుందని వెల్లడించింది. ఈ ప్యానెల్‌లో మాజీ న్యాయమూర్తులు, సీబీఐ మాజీ డైరెక్టర్, రాష్ట్ర మాజీ డీజీపీ సభ్యులుగా ఉంటారని చెప్పింది. నిరసనకారులపై పోలీసు చర్యకు వ్యతిరేకంగా కోర్టు పర్యవేక్షణలో దర్యాప్తు చేపట్టాలని దాఖలైన పిటిష పిటిషన్లు దాఖలైన సంగతి తెలిసిందే.

**ఆరోపణలను ఖండించిన దిల్లీ పోలీసులు**

అయితే తమపై వచ్చిన ఆరోపణలను సుప్రీంకోర్టులో దిల్లీ పోలీసులు ఖండించారు. జులై 20న సీజేపీ నిర్వహించిన మార్చ్‌లో నిరసనకారులు బారికేడ్లను బద్దలుకొట్టి, పార్లమెంటు వైపు దూసుకెళ్లే ప్రయత్నం చేయడం వల్లే హింస చెలరేగిందని స్పష్టం చేశారు. సుప్రీంకోర్టులో దాఖలు చేసిన కౌంటర్ అఫిడవిట్‌లో డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ సచిన్ శర్మ ఈ వివరాలు వెల్లడించారు. సుమారు 3 కిలోమీటర్ల పరిధిలో 30,000 మందికి పైగా నిరసనకారులు గుమికూడగా వారిని నియంత్రించేందుకు 5,000 మంది పోలీసులను మోహరించినట్లు డీసీపీ తెలిపారు. పరిస్థితి అదుపు తప్పడంతోనే పోలీసుల జోక్యం అనివార్యమైందని ఈ ఘర్షణల్లో ఇరువైపులా గాయాలయ్యాయని పేర్కొన్నారు. పోలీసుల చర్యలు చట్టబద్ధంగానే ఉన్నాయని ఎలాంటి అక్రమ లేదా అనవసర బలప్రయోగం జరగలేదని అఫిడవిట్‌లో స్పష్టం చేశారు. విద్యార్థుల ఆందోళనలో భాగంగా జులై 20న సీజేపీ ఆధ్వర్యంలో పార్లమెంట్ మార్చ్ నిర్వహించారు. పార్లమెంట్ వైపు ర్యాలీగా వెళ్తున్న విద్యార్థులు, ఇతర ఆందోళనకారులను పోలీసులు అడ్డుకున్నారు. దిల్లీలో ఏర్పాటు చేసిన బారికేడ్లను దాటి ముందుకు వెళ్లేందుకు కొందరు ప్రయత్నించడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఆందోళనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు బాష్పవాయువు ప్రయోగించడంతో పాటు లాఠీచార్జ్ చేశారు. పోలీసుల చర్యలకు సంబంధించిన పలు వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. నిరసనకారులపై పోలీసులు దురుసుగా వ్యవహరించారని కొన్ని వర్గాలు ఆరోపించాయి. అయితే పోలీసు శాఖ తన చర్యలను సమర్థించుకుంది.

## విద్యార్థుల మాట ప్రభుత్వం వినడం సంతోషకరంగా ఉంది

ఝార్ఖండ్ ప్రభుత్వం, విద్యార్థుల మధ్య చర్చలు సఫలం కావడం పట్ల కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మంగళవారం హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ చర్చల మార్గాన్ని ఎంచుకోవడం, విద్యార్థులు సంయమనం పాటించి తమ డిమాండ్లను ఆమోదించేలా చేసుకోవడం సరైన విధానమని ప్రశంసించారు. విద్యార్థులను వెనక్కి లాగడానికి బదులుగా వారిని ముందుకు నడిపించే వ్యవస్థను దేశవ్యాప్తంగా ఏర్పాటు చేస్తానని రాహుల్? గాంధీ హామీ ఇచ్చారు.

"ఝార్ఖండ్ విద్యార్థులు- రాష్ట్ర ప్రభుత్వం మధ్య ఏకాభిప్రాయం కుదిరింది. విద్యార్థులు తమ నిరాహార దీక్షను విరమించారు. ఈ వార్త వినడం సంతోషాన్ని ఇచ్చింది. ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్, ఝార్ఖండ్ ప్రభుత్వం చర్చల మార్గాన్ని ఎంచుకుని పరిష్కారాన్ని కనుగొన్నారు. విద్యార్థులు సంయమనం పాటించి తమ డిమాండ్లను ఆమోదించేలా చేసుకున్నారు. ఇదే సరైన మార్గం. విద్యార్థులు ప్రశ్నలు అడిగినప్పుడు వారికి సమాధానాలు లభించాలి. మేము దేశంలోని ప్రతి విద్యార్థికి అండగా ఉంటాము. ప్రతి విద్యార్థికి వారి కష్టానికి తగిన ప్రతిఫలం, న్యాయమైన పోటీలో పాల్గొనేలా ఈ వ్యవస్థను పూర్తిగా మారుస్తాం" అని రాహుల్ గాంధీ తెలిపారు.

**జేఎస్ఎస్సీ-సీజీఎల్ పరీక్ష రద్దు**

విద్యార్థుల డిమాండ్ల నేపథ్యంలో ఝార్ఖండ్ ప్రభుత్వం జేఎస్ఎస్సీ-సీజీఎల్ పరీక్షను రద్దు చేయాలని నిర్ణయించింది. అలాగే టీడీపీఎల్ సంస్థ నిర్వహించిన పరీక్షలు, వెలువడిన ఫలితాలు, ఆ ప్రక్రియ ద్వారా ఎంపికైన అభ్యర్థులకు సంబంధించిన చర్యలన్నింటినీ రద్దు చేయాలని కేబినెట్ నిర్ణయించింది. 2014 నుంచి రాష్ట్రంలో నిర్వహించిన వివిధ నియామక పరీక్షల్లో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై సమగ్ర విచారణకు కూడా ప్రభుత్వం ఆదేశించింది. అలాగే రాంచీలోని సదర్ ఆసుపత్రిలో విద్యార్థి నేత దేవేంద్రనాథ్ మహతో నిరాహార దీక్ష విరమించారు. రాష్ట్ర మంత్రులు దీపికా పాండే సింగ్, ఇర్ఫాన్ అన్సారీ సమక్షంలో ఆయన దీక్షను ముగించారు. రాష్ట్రంలో నియామక పరీక్షల నిర్వహణ, పారదర్శకత, అవకతవకలపై విద్యార్థులు చాలాకాలంగా ఆందోళన చేస్తున్నారు. ఈ క్రమంలో మహతో నిరాహార దీక్షకు దిగారు. ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ కీలక నిర్ణయాలు ప్రకటించడంతో ప్రభుత్వం-విద్యార్థుల మధ్య చర్చలు కొలిక్కి వచ్చాయి.

**జేపీఎస్సీ పరీక్షలపైనా విచారణ**

ఝార్ఖండ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (జేపీఎస్సీ) సివిల్ సర్వీసెస్ పరీక్షల్లో అవకతవకల ఆరోపణలపైనా సమగ్ర విచారణ చేపట్టనున్నట్లు సీఎం హేమంత్ సోరెన్ ప్రకటించారు. ఈ దర్యాప్తును రిటైర్డ్ న్యాయమూర్తి పర్యవేక్షణలో నిర్వహించాలని నిర్ణయించారు. ఇప్పటికే ఎస్ఐటీ, సీఐడీ ఈ వ్యవహారంపై దర్యాప్తు చేస్తున్నాయని, విచారణలో పలు దిగ్భ్రాంతికర విషయాలు వెలుగులోకి వచ్చాయని సోరెన్ తెలిపారు. జేపీఎస్సీ ద్వారా నియమితులైన కొందరిని పరీక్షల్లో అక్రమాలకు సంబంధించిన కేసుల్లో అరెస్టు చేసినట్లు కూడా పేర్కొన్నారు. యువత ప్రధానంగా జేపీఎస్సీ సివిల్ సర్వీసెస్ పరీక్షలపై స్పష్టత కోరుతోందని సోరెన్ తెలిపారు. ఈ అంశంపై ఇప్పటికే ప్రభుత్వం తరఫున ఓ మంత్రి దర్యాప్తు జరుగుతోందని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. కొన్ని సందర్భాల్లో ప్రభుత్వం చెప్పిందే సరైనదిగా అనిపిస్తుందని, మరికొన్ని సందర్భాల్లో విద్యార్థుల వాదనలో నిజం కనిపిస్తుందని అన్నారు. రెండు వైపుల వాదనల్లో వాస్తవాన్ని తేల్చేందుకు సమగ్ర విచారణ అవసరమని సీఎం పేర్కొన్నారు.

**పరీక్ష రద్దుతో కొత్తగా మరో ఆందోళన**

ఒకవైపు విద్యార్థుల ఆందోళనకు పరిష్కారం లభించినప్పటికీ, మరోవైపు జేఎస్ఎస్సీ-సీజీఎల్ ద్వారా ఇప్పటికే నియమితులైన ఉద్యోగులు కొత్త సమస్యను ఎదుర్కొంటున్నారు. పరీక్ష రద్దు నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ పలువురు ఉద్యోగులు రాంచీలోని ప్రాజెక్ట్ భవన్ వద్ద ఆందోళనకు దిగారు. భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా గొడుగులు పట్టుకుని, తాత్కాలిక టార్పాలిన్ కింద నిలబడి నిరసన తెలిపారు. పోటీ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి, అధికారికంగా నియామక ఉత్తర్వులు పొందిన తర్వాత మొత్తం ప్రక్రియను రద్దు చేయడం తమను అన్యాయంగా శిక్షించడమేనని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తమ ఉద్యోగ హోదాపై ప్రభుత్వం తక్షణమే స్పష్టత ఇవ్వాలని, పరీక్ష రద్దు నిర్ణయాన్ని పునఃసమీక్షించాలని డిమాండ్ చేశారు.

## 2027 అసెంబ్లీ ఎన్నికల వేళ యూపీ, పంజాబ్, గుజరాత్‌కు బీజేపీ ఇన్‌ఛార్జ్‌లు

వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలకు బీజేపీ ఇప్పటి నుంచి వ్యూహాలను పదును పెడుతోంది. ఉత్తర్‌ప్రదేశ్, పంజాబ్, గుజరాత్ రాష్ట్రాలపై ప్రత్యేక దృష్టి సారించింది. అందులో భాగంగా బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ మంగళవారం ఆయా రాష్ట్రాలకు ఇన్‌ఛార్జ్‌లు, కో-ఇన్‌ఛార్జ్‌లను నియమించారు. ఈ నియామకాలు తక్షణమే అమల్లోకి వస్తాయని పార్టీ వెల్లడించింది. ఈ మేరకు బీజేపీ కేంద్ర కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. ఉత్తర్‌ప్రదేశ్ పార్టీ వ్యవహారాల ఇన్‌ఛార్జ్‌గా రాజ్యసభ ఎంపీ, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి వినోద్ తావ్డేను నియమించారు. కో-ఇన్‌ఛార్జ్‌గా జాతీయ కార్యదర్శి జగదీశ్ ఈశ్వర్‌భాయ్ పటేల్‌కు బాధ్యతలు అప్పగించారు. దేశ రాజకీయాల్లో కీలక రాష్ట్రంగా ఉన్న యూపీలో 2027 అసెంబ్లీ ఎన్నికల నేథ్యంలో సంస్థాగత వ్యవహారాలు, పార్టీ శ్రేణుల సమన్వయం, ఎన్నికల వ్యూహంపై తావ్డే బృందం దృష్టి పెట్టనుంది. ఇక పంజాబ్ రాష్ట్ర భాజపా ఇన్‌చార్జ్‌గా జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ సతీశ్ పూనియాను నియమించారు. అలాగే గుజరాత్ బాధ్యతలను రాజ్యసభ సభ్యుడు, బీజేపీ జాతీయ ప్రధాన కార్యాలయ ఇన్‌చార్జ్ తరుణ్ చుగ్‌కు అప్పగించారు. ఇతర రాష్ట్రాలకు ఇన్‌చార్జ్‌ల నియామకాలను త్వరలో చేపడతామని బీజేపీ తెలిపింది. అప్పటివరకు ఆయా రాష్ట్రాల్లో ప్రస్తుతం కొనసాగుతున్న ప్రభారీ వ్యవస్థ యథాతథంగా కొనసాగుతుందని స్పష్టం చేసింది.

**కొత్త టీమ్‌తో ఎన్నికల వ్యూహం**

ఇదిలా ఉండగా బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ కొత్త టీమ్‌ను సోమవారం ప్రకటించారు. అనుభవజ్ఞులతో పాటు యువ నాయకులకు ప్రాధాన్యం కల్పిస్తూ కొత్త బృందాన్ని రూపొందించారు. జాతీయ ప్రధాన కార్యదర్శులుగా మాజీ అమేఠీ ఎంపీ స్మృతి ఇరానీ, మాజీ త్రిపుర ముఖ్యమంత్రి బిప్లబ్ కుమార్ దేబ్, సునీల్ బన్సల్, వినోద్ తావ్డే, గజేంద్ర పటేల్, సతీశ్ పూనియా, హరీశ్ ద్వివేది, సంజయ్ భాటియాలకు కీలక బాధ్యతలు అప్పగించారు. అదే సమయంలో పలువురు సీనియర్ నేతలను జాతీయ ఉపాధ్యక్షులుగా నియమించారు. మాజీ రాజస్థాన్ సీఎం వసుంధరా రాజే, మాజీ ఉత్తరాఖండ్ సీఎం తీరథ్ సింగ్ రావత్, రామ్ మాధవ్, బైజయంత్ పాండా, డీ పురందేశ్వరి తదితరులకు ఈ జాబితాలో చోటు దక్కింది. మొత్తం 13 మంది కొత్త ఉపాధ్యక్షుల్లో ఆరుగురు మహిళలు ఉండటం విశేషం.

**విస్తృత ప్రాతినిధ్యంతో జాతీయ కార్యదర్శులు**

జాతీయ కార్యదర్శుల నియామకాల్లోనూ దేశవ్యాప్తంగా భౌగోళిక ప్రాతినిధ్యానికి బీజేపీ ప్రాధాన్యం ఇచ్చింది. మధ్యప్రదేశ్‌కు చెందిన కవితా పటీదార్, కేరళకు చెందిన కె. సురేంద్రన్, యూపీకి చెందిన డాక్టర్ భోలా సింగ్, ఝార్ఖండ్‌కు చెందిన ప్రదీప్ వర్మ, గుజరాత్‌కు చెందిన జగదీశ్ పటేల్, దిల్లీకి చెందిన సందీప్ పాఠక్ తదితరులకు జాతీయ కార్యదర్శులుగా బాధ్యతలు అప్పగించారు. నాగాలాండ్‌కు చెందిన ఫాంగ్నోన్ కొన్యాక్, కేరళకు చెందిన అనిల్ ఆంటోనీ, తమిళనాడుకు చెందిన ఎం. వెంకటేశన్, పశ్చిమ్ బెంగాల్‌కు చెందిన మనోజ్ తిగ్గా, బిహార్‌కు చెందిన సిద్ధార్థ్ శంభు, దిల్లీకి చెందిన స్వదేశ్ సింగ్, అసోంకు చెందిన మృగాంక దేవ్ బర్మన్, గుజరాత్‌కు చెందిన రోహన్ గుప్తా, దిల్లీకి చెందిన జై ప్రకాశ్ తదితరులు ఈ జాబితాలో ఉన్నారు.


**కీలక విభాగాలకూ కొత్త బాధ్యతలు**


కేంద్ర ఆర్థిక వ్యవహారాల్లో కీలకమైన జాతీయ కోశాధికారి బాధ్యతలను పీయూశ్ గోయల్‌కు మరోసారి అప్పగించారు. తరుణ్ చుగ్‌ను బీజేపీ కేంద్ర కార్యాలయ ఇన్‌చార్జ్‌గా నియమించారు. గుజరాత్‌కు చెందిన ఎంపీ హేమాంగ్ జోషికి యువ మోర్చా బాధ్యతలు ఇచ్చారు. మహిళా మోర్చా అధ్యక్ష బాధ్యతలను ఛత్తీస్‌గఢ్‌కు చెందిన రూప్ కుమారి చౌధరి చేపట్టనున్నారు. పార్టీ మీడియా విభాగంలో మాత్రం కొనసాగింపునకు ప్రాధాన్యం ఇచ్చారు. లోక్‌సభ సభ్యుడు అనిల్ బలూనీ మీడియా కన్వీనర్‌గా కొనసాగనున్నారు. ఆయనకు సహ కన్వీనర్లుగా ఆశిష్ ఉషా అగర్వాల్, ప్రదీప్ భండారీ, సిద్ధార్థ్ యాదవ్ వ్యవహరించనున్నారు. ఛత్తీస్‌గఢ్‌కు చెందిన దీపక్ మ్హాస్కేకు సోషల్ మీడియా కన్వీనర్ బాధ్యతలు అప్పగించారు.

తెలుగు జ్యోతి
అనుక్షణం జనం కోసం
జాతీయ దినపత్రిక


# సీఎం విజయ్ తనయుడి 'సిగ్మా' రిలీజ్ డేట్ ఫిక్స్..
# గాంధీ జయంతిన రాబోతున్న సందీప్ కిషన్!


కోలీవుడ్ స్టార్ హీరో, తమిళనాడు సీఎం విజయ్ తనయుడు జేసన్ సంజయ్ దర్శకుడిగా పరిచయమవుతున్న మోస్ట్ అంటెసిపేటెడ్ యాక్షన్ హీస్ట్ డ్రామా 'సిగ్మా'. టాలెంటెడ్ హీరో సందీప్ కిషన్ కథానాయకుడిగా నటిస్తున్న ఈ సినిమాకు సంబంధించిన అప్‌డేట్ ప్రస్తుతం సినీ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. ప్రముఖ నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ పతాకంపై సుభాస్కరన్ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి సంబంధించి మేకర్స్ తాజాగా అధికారిక విడుదల తేదీని ప్రకటించారు. గాంధీ జయంతి కానుకగా 2026 అక్టోబర్ 2వ తేదీన ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా ఘనంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు చిత్ర బృందం వెల్లడించింది. ఈ ప్రకటనతో పాటు విడుదల చేసిన సరికొత్త పోస్టర్‌లో సందీప్ కిషన్ మునుపెన్నడూ లేని విధంగా అత్యంత ఇంటెన్స్ లుక్‌లో కనికట్టు చేస్తున్నారు. ఈ చిత్రంలో సందీప్ కిషన్ సరసన టాలెంటెడ్ బ్యూటీ ఫరియా అబ్దుల్లా కథానాయికగా నటిస్తుండగా, నూతన దర్శకుడి ప్రతిభకు తగ్గట్టుగా భారీ తారాగణం ఈ సినిమాలో భాగమైంది. ప్రముఖ కొరియోగ్రాఫర్, నటుడు రాజు సుందరం, వర్సటైల్ యాక్టర్ సంపత్ రాజ్, శివ్ పండిట్, అన్బు దాసన్, యోగ్ జాపీ, షీలా రాజ్‌కుమార్ మరియు కిరణ్ కొండ వంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. సాంకేతిక నిపుణుల విషయానికి వస్తే, స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ ఎస్. థమన్ ఈ సినిమాకు అదిరిపోయే సంగీతం అందిస్తుండగా, కృష్ణన్ వసంత్ సినిమాటోగ్రఫీ బాధ్యతలు మరియు ప్రవీణ్ కేఎల్ ఎడిటింగ్ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తున్నారు. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ సినిమా విడుదల తేదీ ఖరారు కావడంతో, రాబోయే రోజుల్లో టీజర్, పాటలతో పాటు ప్రచార కార్యక్రమాలను వేగవంతం చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.




# రజినీకాంత్ 'జైలర్ 2' నుంచి అదిరిపోయే అప్‌డేట్..
## ఫస్ట్ సింగిల్ వచ్చేది అప్పుడే!

సూపర్ స్టార్ రజినీకాంత్ హీరోగా, నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న సీక్వెల్ చిత్రం 'జైలర్ 2' నుంచి మేకర్స్ తాజాగా ఒక అదిరిపోయే అప్‌డేట్‌ను విడుదల చేశారు. ది ఫీస్ట్ ఈజ్ రెడీ అంటూ చిత్ర బృందం ఈ సినిమా నుంచి ఫస్ట్ సింగిల్ అనౌన్స్‌మెంట్‌ను పంచుకుంది. ఈ ఫస్ట్ సింగిల్ ఆగస్టు 21వ తేదీన విడుదల కానున్నట్లు చిత్రబృందం తెలిపింది. రాక్ స్టార్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రంపై అభిమానుల్లో విపరీతమైన క్రేజ్ ఉంది. మొదటి భాగం మ్యూజిక్‌తో ఏ విధంగా థియేటర్లను షేక్ చేసిందో, ఇప్పుడు ఈ సీక్వెల్ సాంగ్ తో కూడా అదే రేంజ్ మ్యాజిక్ రిపీట్ చేయడానికి అనిరుధ్ సిద్ధమవుతున్నారు. మరోవైపు ఈ సినిమాను అక్టోబర్ 15వ తేదీన ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్లు మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. ఈ చిత్రంలో రజినీకాంత్‌తో పాటు పలువురు ప్రముఖ నటీనటులు కీలక పాత్రల్లో నటిస్తుండగా, విజయ్ కార్తీక్ కన్నన్ సినిమాటోగ్రఫీ, నిర్మల్ ఎడిటింగ్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.




# ఎన్టీఆర్-త్రివిక్రమ్ సినిమాపై హాట్ టాపిక్..
## ట్రెండింగ్‌లో ఆ రెండు టైటిల్స్!

టాలీవుడ్ మోస్ట్ అంటెసిపేటెడ్ కాంబినేషన్లలో ఒకటైన యంగ్ టైగర్ ఎన్టీఆర్, స్టార్ డైరెక్టర్ త్రివిక్రమ్ శ్రీనివాస్ కలయికలో రాబోయే సినిమాకు సంబంధించి ఇండస్ట్రీలో ఒక ఆసక్తికర వార్త తెగ చక్కర్లు కొడుతోంది. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌కు సంబంధించి ప్రముఖ నిర్మాణ సంస్థ 'ఎన్టీఆర్ ఆర్ట్స్' తాజాగా రెండు సూపర్ టైటిల్స్‌ను అధికారికంగా రిజిస్టర్ చేయించినట్లు తెలుస్తోంది. తారక్ త్రివిక్రమ్ కాంబినేషన్‌లో వస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొనగా, తాజాగా బయటకు వచ్చిన ఈ టైటిల్స్ మరింత హైప్‌ను సృష్టిస్తున్నాయి. ఈ చిత్రానికి సంబంధించి మేకర్స్ 'దేవసేనాపతి' మరియు 'గాడ్ ఆఫ్ వార్' అనే రెండు టైటిల్స్‌ను ట్రేడ్ వర్గాల్లో రిజిస్టర్ చేయించినట్లు సమాచారం. ఈ రెండు టైటిల్స్ వింటుంటేనే ఇదొక పౌరాణిక టచ్ ఉన్న హై-వోల్టేజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఉండబోతుందనే ఊహాగానాలు ఫ్యాన్స్ మధ్య జోరుగా సాగుతున్నాయి. ఈ చిత్రానికి సంబంధించి త్వరలోనే మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. ఎన్టీఆర్ కెరీర్‌లో మరో మైలురాయిగా నిలవనున్న ఈ ప్రాజెక్ట్‌కు ఏ టైటిల్ ఫిక్స్ చేస్తారనేది ప్రస్తుతం సర్వత్రా ఉత్కంఠ రేకెత్తిస్తోంది.

# రవితేజ 'ఇరుముడి' సెన్సార్ పూర్తి..
## రన్‌టైం ఎంతంటే!

టాలీవుడ్ మాస్ మహారాజా రవితేజ నటిస్తున్న తాజా సంచలన చిత్రం 'ఇరుముడి' థియేట్రికల్ విడుదలకు సర్వం సిద్ధం చేసుకుంది. దర్శకుడు శివ నిర్వాణ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో మరియు ట్రేడ్ వర్గాల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే తాజాగా సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకున్న ఈ సినిమా 'యు/ఎ' సర్టిఫికేట్‌ను సొంతం చేసుకుంది. అలాగే సినిమా రన్‌టైమ్‌ను రెండు గంటల ఇరవై ఐదు నిమిషాల నిడివి తో లాక్ చేసినట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఈ చిత్రంలో రవితేజ పూర్తి భిన్నమైన, సరికొత్త పాత్రలో కనిపించను న్నారు. మధ్యతరగతి కుటుంబసభ్యుడిగా, కూతురు పాత్రలో నటించిన బేబీ నక్షత్రాతో ఆయన సాగే అనుబంధం ఈ సినిమాకు ప్రధాన భావోద్వేగ బలంగా నిలవనుంది. ముఖ్యంగా ఆల్కహాల్ వ్యసనంతో పోరాడే ఒక మధ్యతరగతి వ్యక్తి జీవితం, భవిష్యత్తులో అయ్యప్ప దీక్షను స్వీకరించి మాల ధరించిన తర్వాత ఎలాంటి ఆధ్యాత్మిక పరివర్తన చెందుతుందనే కోణంలో ఈ కథ సాగనుంది. గ్రామీణ వాతావరణం, సహజసిద్ధమైన లొకేషన్లు మరియు ఏజెన్సీ ప్రాంతాల నేపథ్యంలో ఈ సినిమా సాగుతుందని, ఇది ప్రేక్షకులకు ఒక కొత్త అనుభూతిని పంచుతుందని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది. ఈ చిత్రంలో రవితేజ సరసన ప్రియా భవానీ శంకర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, సాయి కుమార్, అజయ్ ఘోష్, స్వసిక తదితరులు కీలక పాత్రలలో కనిపించనున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న ఈ సినిమా ఆగస్టు 22వ తేదీన ప్రపంచవ్యాప్తంగా భారీ ఎత్తున గ్రాండ్ థియేట్రికల్ విడుదలకు సిద్ధమవుతోంది




# తెలంగాణ నేపథ్యంలో తెరకెక్కిన 'పల్లెబురుసు'పై బాలీవుడ్ దర్శకుడు అనురాగ్ కశ్యప్ ప్రశంసలు!



తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో తెరకెక్కిన 'పల్లెబురుసు' చిత్రం విడుదలై ప్రేక్షకుల నుంచి ప్రశంసలు అందుకుంటున్న సంగతి తెలిసిందే. టాలీవుడ్‌లో ఇటీవల కాలంలో వస్తున్న భారీ యాక్షన్ సినిమాలకు పూర్తి భిన్నంగా, అత్యంత సహజమైన కుటుంబ కథాంశంతో రూపొందిన ఈ సినిమాపై ఇప్పటికే పలువురు ప్రశంసలు కురిపించారు. అయితే తాజాగా ఈ సినిమా చూసిన ప్రముఖ బాలీవుడ్ దర్శకుడు అనురాగ్ కశ్యప్ ప్రశంసల వర్షం కురిపించారు. లెటర్‌బాక్స్ వేదికగా ఈ చిత్రానికి ఏడుకి ఐదు స్టార్ల రేటింగ్ ఇస్తూ ఆయన ఒక అద్భుతమైన రివ్యూను పంచుకున్నారు. ప్రస్తుత చిత్ర పరిశ్రమలో రొటీన్ యాక్షన్ సినిమాల జోరు ఎక్కువగా ఉందని, వాటి మధ్య ఈ 'పల్లెబురుసు' ఒక సరికొత్త రిఫ్రెషింగ్ మార్పులా కనిపిస్తోందని అనురాగ్ కశ్యప్ కొనియాడారు. సినిమా చాలా సింపుల్‌గా, ఆకట్టుకునేలా సాగుతూ ప్రేక్షకులను నిత్యం నవ్విస్తుందని ఆయన తెలిపారు. 'కేరాఫ్ కంచరపాలెం', 'రావు బహదూర్' చిత్రాల దర్శకుడు వెంకటేష్ మహా ఎంట్రీని గుర్తుచేస్తూ, నూతన దర్శకుడు ఉదయ్ చౌహాన్ భవిష్యత్తులో మరిన్ని గొప్ప సినిమాలు తీయగలడంటూ ఆయనను ప్రత్యేకంగా ప్రశంసించారు. కేవలం లెటర్‌బాక్స్‌లోనే కాకుండా ఇన్‌స్టాగ్రామ్‌లోనూ ఈ సినిమాపై తన అభిప్రాయాలను పంచుకుంటూ, ఇదొక అరుదైన డ్రామెడీ (డ్రామా ం కామెడీ) చిత్రమని అభివర్ణించారు. సాధారణ కుటుంబంలో తండ్రీకొడుకుల మధ్య జరిగే ఒక చిన్న వివాదం చుట్టూ ఈ కథ నడుస్తుంది. తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో సాగే ఈ చిత్రంలో కొడుకు తనకు టూత్ బ్రష్ కొనివ్వలేదంటూ ఒక వృద్ధ తండ్రి పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించడం కథాంశం. ఈ చిన్న ఫిర్యాదు కాస్తా క్రమంగా పెద్ద లీగల్ మరియు భావోద్వేగ యుద్ధంగా మారి, వారి మధ్య సంవత్సరాలుగా దాగి ఉన్న ఏకాంతం, మనస్పర్థలను ఎలా బయటపెట్టిందనేదే ఈ చిత్ర కథాసారాంశం. ఈ చిత్రంలో సుధాకర్ రెడ్డి, మురళీధర్ గౌడ్ తండ్రీకొడుకులుగా ప్రధాన పాత్రల్లో నటించి అద్భుతమైన అభినయాన్ని ప్రదర్శించారు. ఉదయ్ చౌహాన్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రానికి అన్నపూర్ణ స్టూడియోస్ మరియు ఎపిక్ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మాణం వహించగా, నాగార్జున ఈ ప్రాజెక్ట్‌ను సమర్పించారు. స్వాతంత్ర్య దినోత్సవ కానుకగా ఆగస్టు 14న థియేటర్లలో విడుదలైన ఈ చిత్రం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. శ్మశానవాటికలో ఏడుస్తున్న ఒక వృద్ధుడిని చూసి తనకు వచ్చిన ఆలోచన నుంచే ఈ కథను రూపొందించినట్లు దర్శకుడు ఉదయ్ చౌహాన్ గతంలో వెల్లడించారు.

Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223